


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




మహిళా సాధికారత లక్ష్యంగా కుట్టుమిషన్లు

9




# పాక్ నవనాడులు తెంపేసిన భారత్

- పీవోకే, పాక్‌లోని 9 ఉగ్రశిబిరాలపై మెరుపు దాడులు
- 90మంది హతమైనట్టు వినిపిస్తోన్న కథనాలు
- జైషే మహ్మద్, లష్కర్ ఈ తోయిబాకు బలమైన దెబ్బ
- పహల్గాంకు ప్రతీకార చర్యగా ప్రకటించిన భారత్
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 'భారత్ మాతాకీ జై' నినాదంతో మార్మోగుతున్న దేశం
- 'న్యాయం జరిగింది' అంటూ ఎక్స్ పోస్టులో భారత ఆర్మీ
- సైనిక స్థావరాలు, పౌరులను టచ్ చేయలేదని ప్రకటన
- రాష్ట్రపతి ముర్ముకు పరిస్థితి వివరించిన ప్రధాని
- సరిహద్దు రాష్ట్రాలతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన షా

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులకు దిగింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. దేశవ్యాప్తంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న వేళ ఈ దాడులు చేయడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. "ఆపరేషన్. సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో దేశం మార్మోగింది.

6 7 8



భారత సేనలు ప్రయోగించిన మిస్సైల్ మొదటి దెబ్బ ఇక్కడ...



శిథిలాల్లా మిగిలిన పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలు

## భారత దళాలకు శాల్యూట్: సీఎం



పీవోకే, పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల శిబిరాలపై భారత సైన్యం విరోచిత దాడులు జరపడాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఈమేరకు బుధవారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'పహల్గామ్ ఉగ్రవాద దాడికి వేగంగా ప్రతీకారం తీర్చుకున్న భారత సాయుధ దళాల వీరులకు గర్వంగా వందనం చేస్తున్నాను. అసమాన ధైర్యం, ఖచ్చితత్వంతో.. ఉక్కు సంకల్పంతో భారత్ తనను తాను రక్షించుకుంటుందని మళ్లీ నిరూపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ నాయకత్వంలో, ప్రపంచం మన బలాన్ని, దృఢ సంకల్పాన్ని చూసింది. మన దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడి, మన సాయుధ దళాలకు దృఢంగా మద్దతిస్తోంది. జైహింద్' అంటూ పేర్కొన్నారు.

## అనుక్షణం.. అప్రమత్తం...

- 'ఆపరేషన్ సిందూర్' అనంతర పరిస్థితులపై పూర్తి సన్నద్ధత
- తప్పుడు ప్రచారం జరకుండా చూడాలి...
- ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టిపెట్టండి
- కేంద్ర సంస్థలకు పూర్తిగా సహకరిస్తాం..
- అధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

3






## భారత నేలపై పాక్ మొక్క కూడా పీకలేదు

'ఆపరేషన్ సిందూర్'పై లోకేష్ ఆసక్తికర వీడియో


4

# సామర్థ్యం పెంపుపై దృష్టి

- రాష్ట్రంలో ప్రతి ఉద్యోగికీ కెపాసిటీ బిల్డింగ్‌పై శిక్షణ
- ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా పీ4 ఫౌండేషన్‌కు చర్యలు
- పాపులేషన్ మేనేజ్మెంట్‌పై త్వరలో ప్రత్యేక పాలసీ
- ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై సీఎం సమీక్ష
- ఆపరేషన్ సిందూర్‌పై సమావేశంలో చర్చ...
- భారత సైన్యాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ విదేశాంగ విధానం అద్భుతమని వ్యాఖ్య

ప్రభుత్వ సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గ్రామస్థాయి ఉద్యోగినుంచి సెక్రటరీ వరకు ప్రతి ఒక్కరికీ కెపాసిటీ బిల్డింగ్ కోసం శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

2




## కలిసికట్టుగా పనిచేసి నాయకుడికి బలమవుదాం

4



సత్యవేడు నియోజకవర్గం టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

# ప్రతి ఒక్కరికీ సామర్థ్య పెంపు

- రాష్ట్రంలో ప్రతి ఉద్యోగికీ కెపాసిటీ బిల్డింగ్‌పై శిక్షణ
- ముఖ్యమంత్రి చైర్మన్‌గా త్వరలో పీ4 ఫౌండేషన్
- పాపులేషన్ మేనేజ్మెంట్‌పై త్వరలో ప్రత్యేక పాలసీ
- ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ఆపరేషన్ సిందూర్‌పై సమావేశంలో చర్చ... భారత సైన్యం చర్యకు అభినందనలు
- ప్రధాని మోదీ విదేశాంగ విధానం అద్భుతం అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గ్రామస్థాయి ఉద్యోగినుంచి సెక్రటరీ వరకు ప్రతి ఒక్కరికీ కెపాసిటీ బిల్డింగ్ కోసం శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు... కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు కెపాసిటీ బిల్డింగ్ జరగాలన్నారు. 'నేను కూడా నిత్యం కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెడతా. కొత్త విషయాలు నేర్చుకుంటా. టెక్నాలజీ గురించి తెలుసుకుంటా. సాంకేతికత ద్వారా పాలనలో ఎటువంటి మార్పులు తేవచ్చనేది తెలుసుకుంటా. ప్రతి ఉద్యోగి శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యాలను పొందవచ్చు. ఇది పాలనలో ఫలితాలకు ఎంతో ఉపయోపడుతుంది. సేవల్లో నాణ్యత పెరుగుతుంది' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

### వచ్చే నెలకల్లా నియోజకవర్గాల విజన్ ప్లాన్

స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండలస్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా... నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెలనాటికి రూపొందించనున్నారు. అలాగే థీమాటిక్ రిపోర్ట్స్ జూన్‌కు, సెక్టోరల్ రోడ్ మ్యాప్ సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు. కీలక పాలసీలైన జీరో పావర్టీ పీ4, పాపులేషన్ మేనేజ్మెంట్ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి జిల్లాలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపులు మే 9తో పూర్తికానున్నాయి. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు నెలకొల్పేందుకు 143 నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించారు. జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25మందితో కూడిన జనరల్ బాడీ... దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎంపవర్డ్ టీమ్స్‌తో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు.

### జనాభా సమతుల్యత లక్ష్యం

మరోవైపు జనాభా నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకురానుంది. జనాభా సమతుల్యత అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకువస్తోంది. జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసింది. అలాగే ఇద్దరికన్నా ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు ఇచ్చింది. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి... వాటి ఆధారంగా పాలసీ తీసుకురానుంది.

### 'ఆపరేషన్ సిందూర్'కు అభినందనలు

సమీక్షా సమావేశంలో ముందుగా 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ జరిగింది. ఉగ్రస్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడిని సమావేశంలో ముఖ్యమంత్రి ప్రశంసించారు. పహల్గాం దాడికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రం గట్టి సమాధానం ఇచ్చిందని సీఎం అన్నారు.

భారత్ చర్యకు నేడు ప్రపంచ దేశాలు కూడా మద్దతుగా ఉన్నాయన్నారు. మోదీ విదేశాంగ విధానం కారణంగానే ప్రపంచ దేశాల మద్దతు లభిస్తోందని చెప్పారు. ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ అమలు చేసిన విధానం అద్భుతంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ప్రధాని మోదీకి, భద్రతా దళాల చర్యలకు మద్దతుగా ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో స్పేస్-డిఫెన్స్ ప్రాజెక్టులు

- ఏర్పాటయ్యేలా త్వరలో నూతన పాలసీ
- సీఎం చంద్రబాబుకు ప్రభుత్వ సలహాదారులు సోమనాథ్, సతీష్‌రెడ్డి ప్రజెంటేషన్



అమరావతి (చైతన్య రథం): అంతరిక్ష- రక్షణ రంగాలకు సంబంధించి ప్రాజెక్టులు రాష్ట్రంలో నెలకొల్పేలా పెట్టుబడులు ఆకర్షించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిపెట్టారు. ఇందుకోసం బుధవారం సచివాలయంలో తనతో సమావేశమైన ఇస్రో మాజీ చైర్మన్, ప్రస్తుతం రాష్ట్రానికి స్పేస్ టెక్నాలజీ అడ్వయిజర్‌గా ఉన్న ఎస్ సోమనాథ్, మాజీ డీఆర్డీఓ చైర్మన్, ప్రస్తుత రాష్ట్ర ఏరోస్పేస్-డిఫెన్స్ మాన్యుఫాక్చరింగ్ హబ్ సలహాదారు డాక్టర్ జి సతీష్‌రెడ్డితో చర్చించారు. స్పేస్-డిఫెన్స్ పాలసీల రూపకల్పనతో పాటు... ఈ రెండు రంగాలకు సంబంధించి రాష్ట్రానికి వచ్చే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు పొందేలా చురకైన పాత్ర పోషించాలని ఇరువురికి ముఖ్యమంత్రి సూచించారు. విద్యార్థులు స్పేస్, డిఫెన్స్ రంగాలవైపు ఆకర్షితులయ్యేలా ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రితో సమావేశంలో సోమనాథ్, సతీష్‌రెడ్డి... స్పేస్-డిఫెన్స్ రంగాల అభివృద్ధిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఇరువురిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్కరించారు.



# చైతన్య స్ఫూర్తి అల్లూరి: చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు వీరునికి నివాళి అర్పించారు. 'గిరిజన హక్కుల పరిరక్షణకు మన్యం ప్రజల గుండెల్లో పౌరుషాగ్ని రగిలించిన విప్లవయోధుడు గానే అల్లూరి సీతారామరాజును మనం గుర్తుపెట్టుకున్నాం. కానీ ఆనాడే అందరికీ విద్యవంటి మహోన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేసిన అభ్యుదయవాది మన అల్లూరి. దేశభక్తుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆ తెలుగు వీరుని చరిత్రను స్మరించుకుంటూ నివాళి అర్పిద్దాం' అని ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు చేశారు.


## మహనీయుని స్మృతికి నివాళి: లోకేష్

స్వాతంత్ర్య సమరయోధులు, బ్రిటీషర్ల పాలిట సింహస్వప్నమైన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా విద్యా మంత్రి నారా లోకేష్ నివాళి అర్పించారు. అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మరుపురానిదని, స్వాంతంత్ర్యం పొంద డానికి సాయుధపోరాటం ఒక్కటే మార్గ మని నమ్మిన అల్లూరి..తన పోరాటపటి మతో బ్రిటీష్ సైన్యాన్ని ఎదుర్కొన్నార న్నారు. అల్లూరిలాంటి మహనీయుడు మన రాష్ట్రంలో జన్మించడం అందరికీ గర్వకారణమని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం పునరంకితమవుదా మని లోకేష్ పిలుపునిచ్చారు.

# అనుక్షణం.. అప్రమత్తం

- 'ఆపరేషన్ సిందూర్' అనంతర పరిస్థితులపై పూర్తి సన్నద్ధత
- తప్పుడు ప్రచారం జరకుండా చూడాలి...
- ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టిపెట్టండి
- కేంద్ర సంస్థలకు పూర్తిగా సహకరిస్తాం..
- అధికారుల సమావేశంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): 'ఆపరేషన్ సిందూర్' అనంతర సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. సమీక్షకు సీఎస్, డీజీపీలతో పాటు టూరిజం, ఎండోమెంట్, డిజాస్టర్ మేనేజ్మెంట్, హెల్త్, ఆర్ అండ్ బితో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటున్న భద్రతా చర్యలు, సన్నద్ధతపైనా... అలాగే మాక్ డ్రిల్స్ నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడంపైనా చర్చించారు. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడంవంటి అంశాలపై మాట్లాడారు. ఈ సమీక్షలో ఆయా విభాగాలు తమ సన్నద్ధతను సమావేశంలో వివరించాయి. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో అన్నిస్థాయిల్లో అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలి. కేంద్రం సైతం రాష్ట్ర ప్రభుత్వాల సన్నద్ధతపై పలు సూచనలు చేసింది. వాటిని పూర్తిగా అమలు చేయాలి. ఇలాంటి సమయంలో అన్ని శాఖలు అత్యంత సమన్వయంతో పనిచేయాలి. ప్రజలు ఆందోళన చెందకుండా చూడాల్సిన అవసరంఉంది. ప్రజల్లో అవగాహనకల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇలాంటి సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలి. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే... అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తీర ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. టీటీడీ వంటి చోట్ల ప్రత్యేక రక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలి. 24 గంటలు అన్ని శాఖల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్ర సంస్థలకు అవసరమైన అన్నిరకాల సహకారం అందిస్తామని... ఏ సమయంలో అయినా తమను సంప్రదించవచ్చని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



# ప్రధాని, సైన్యానికి అండగా నిలుద్దాం!



- సామాన్యులను అసామాన్యులుగా మార్చిన పార్టీ టీడీపీ
- కార్యకర్తల మనోభీష్టానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకోం
- ఇకపై కెఎస్ఎస్‌లో ఉన్నవారికే నామినేటెడ్, పార్టీ పదవులు
- సత్యవేడు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్

సత్యవేడు (చైతన్య రథం): ఈరోజు మనందరం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం. అయితే మనవద్ద నమో (నరేంద్ర మోడీ) మిసైల్ ఉంది. ప్రధాని మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. భారత సైనికులు పాకిస్థాన్ పైకి వెళ్లి స్ట్రయిక్స్ చేస్తున్నారు, ఉగ్రవాదులపై ఆపరేషన్ సింధూర్ పేరిట యుద్ధం ప్రకటించారు. రాష్ట్రమంతా ప్రధానమంత్రి, భారత సైన్యానికి అండగా నిలబడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సత్యవేడులో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... మనందరం తొలుత భారతీయులం. మనకోసం సరిహద్దుల్లో యుద్ధం చేస్తున్న సైనికులకు సంఘీభావం తెలపాలన్నారు. పాదయాత్రలో మీ అందరికీ హామీ ఇచ్చా. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా. పనిచేసే వారిని ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చాను, ఎప్పుడు మీ ప్రాంతానికి వచ్చినా మిమ్మల్నే ముందుగా కలుస్తానని చెప్పా. ఇచ్చిన మాట ప్రకారమే ఈరోజు ఉత్తమ కార్యకర్తలను కలిశాను. కార్యకర్తలు పార్టీ నాయకుల చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరగాలి. ఈరోజు నాయకత్వం అంతా మీ ముందుకు వచ్చింది. ఇదీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఇచ్చే గౌరవం అని లోకేష్ వ్యాఖ్యానించారు.

**అలకలు వద్దు... మాట్లాడి పరిష్కరించుకుందాం**

పార్టీ కేడర్‌లో ఉన్న మరో జబ్బు పేరు అలక. ఇది మనపార్టీ. పార్టీలో సంస్కరణల కోసం జగన్‌కంటే ఎక్కువగా నేను పార్టీలో పోరాడా. ఇది మనపార్టీ. సమస్యలు ఏవైనా ఉంటే మనం మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి. నిర్ణయాలు తీసుకునే క్రమంలో కొన్నిసార్లు సమయం పట్టవచ్చు కానీ, కార్యకర్తల మనోభీష్టానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకోం అని లోకేష్ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు.

**కేడర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం**

ఇకపై పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు రావాలంటే తప్పనిసరిగా కెఎస్ఎస్ బాధ్యులుగా ఉండి తీరాలి. నిజమైన కార్యకర్తలను గుర్తించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పార్టీ నేతలంతా కమిట్‌మెంట్‌తో పని చేయాలి. మండలపార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన నిమ్మకాయల చినరాజప్పను గత ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిని చేశాం.స్కూలుటీచర్ అనితను రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలిగా, హోంమంత్రిగా నియమించాం. కలిశెట్టి అప్పలనాయుడు టీడీపీలో సామాన్య కార్యకర్త. ఓ సాధారణ పత్రికా విలేకరి. కాల్వ శ్రీనివాసులు కూడా అలాగే వచ్చారు. వారికి ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించాం. అదే టీడీపీ గొప్పతనం. కష్టపడి పనిచేసినవారికే పదవులు ఇవ్వాలన్నది బాబు గారి లక్ష్యం. అందుకే ఉత్తమ కార్యకర్తలను గుర్తించి అవార్డులు ఇస్తున్నాం. కమిటీలను పకడ్బందీగా నియమించుకొని ముందుకెళదాం. కార్యకర్తలు మీ క్లస్టర్, యూనిట్,బూత్‌పై దృష్టిసారించండి. వేరేవాళ్ల గురించి పట్టించుకోవద్దు. కార్యకర్తలకోసం జగన్‌కంటే మూడురెట్లు ఎక్కువగా పార్టీలో అంతర్గతంగా పోరాడుతున్నానని పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు చెప్పా. అయితే నాలుగుగోడల మధ్యే ఆ పోరాటం ఉండాలి. పార్టీ తీసుకున్న అన్ని నిర్ణయాలతో ఏకీభవించాల్సిన పని లేదు. అయితే పార్టీ తీసుకున్న నిర్ణయాలను మాత్రం అందరం గౌరవించి అమలు చేయాల్సిందే. 14న పోలిట్ బ్యూరోకు ప్రిపేరవుతున్నాం, కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను చర్చిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

**రెడ్‌బుక్ అమలుపై డౌట్ వద్దు!**

రెడ్‌బుక్‌పై ఎవరికీ ఎటువంటి డౌట్ అవసరం లేదు. మాటల్లోకాదు,చేతల్లో చూపుతాం. పార్టీ పిలుపు ఇచ్చిన అన్ని కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయాలి. పార్టీ అధ్యక్షుడినుంచి కెఎస్ఎస్ వరకు అందరూ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలి. గత ఏడాదిగా పార్టీ పెద్దగా కార్యక్రమాలు ఇవ్వలేదు. మహానాడు తర్వాత ఎవరినీ వదలిపెట్టను. వెంటపడి పనిచేయిస్తా. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అహంకారంతో వ్యవరించకూడదు. అలా చేయబట్టే వైసీపీకి 151నుంచి 11స్థానాలు వచ్చాయి. దేశంలో బాగా పనిచేసిన పార్టీలు ఓడటానికి అహంకారమే కారణం. అహంభావాన్ని ప్రజలు తిరస్కరిస్తారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడతాం. వైసీపీ నాయకుల తీరు ఇప్పటికీ మారలేదు. ఇప్పుడుకూడా వారు గతంలో లాగే మాట్లాడుతున్నారు.ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై ప్రజల్లో చైతన్యం తేవాలి. సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దొంగపేపర్, టీవీ తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని మంత్రి లోకేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









చైతన్యరథం





## కలిసికట్టుగా పనిచేసి

# బాబుకు బలమవుదాం!

- రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కష్టపడే నాయకుడు చంద్రన్న
- తోట చంద్రయ్య, అంజిరెడ్డి తాతే నాకు స్ఫూర్తి..
- 10 నెలల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం
- జులై నుంచి అర్హులందరికీ పెన్షన్ అందిస్తాం
- వచ్చే రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అమలు
- శత్రువులపై పోరాటానికి ప్రధాని ఏ నిర్ణయం తీసుకున్నా అండగా నిలుస్తాం
- సత్యవేడు టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్

సత్యవేడు (చైతన్య రథం): మన కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం 75 ఏళ్ల వయసులో అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అండగా నిలబడేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

తిరుపతి జిల్లా సత్యవేడులోని స్థానిక సంత ప్రాంగణంలో సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలతో మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



### ప్రధాని ఏ నిర్ణయం తీసుకున్నా అండగా నిలుస్తాం

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. శత్రువులపై పోరాటానికి ప్రధాని నరేంద్ర మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా అండగా నిలుస్తామన్నారు. 'మన భూభాగంలోని పహల్గాంలోకి ప్రవేశించిన ఉగ్రవాదులు అమాయక ప్రజలను నిర్దాక్ష్యణ్యంగా పొట్టనపెట్టుకున్నారు. నమో తీసుకునే ఏ నిర్ణయమైనా మీకు అండగా ఉంటాం. వంద పాకిస్థాన్‌లు వచ్చినా మన దగ్గర మిసైల్ ఉంది. ఆ మిసైల్ పేరే ప్రధాని నరేంద్ర మోదీ. భారతీయులను చంపినవారిని వదిలిపెట్టకూడదనే లక్ష్యంతో పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సైనికులు మన కోసం పోరాడుతున్నారు. ఇంకొన్ని రోజులు ఇది కొన సాగవచ్చు. పిడికిలి బిగించి అందరం వందేమాతరం నినాదం చేద్దాం అని పిలుపునిచ్చారు.

### తోట చంద్రయ్య, అంజిరెడ్డి తాతే నాకు స్ఫూర్తి

నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం అవుతాననే మాటకు కట్టుబడి మీ ముందు నిల్చున్నా. కార్యకర్తలు లేనిదే తెలుగుదేశం పార్టీ లేదు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పత్రాలు చించేస్తుంటే వీరోచితంగా పోరాడిన అంజిరెడ్డి తాత తొడగొట్టి సవాల్ విసిరారు. ఆయనే నాకు స్ఫూర్తి. బూత్‌లో రిగ్గింగ్ చేస్తుంటే అడ్డుకునేందుకు రక్తం చిందించిన మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మెడపై కత్తి పెట్టి వాళ్ళ నాయకుడి పేరు నినదించమంటే.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అన్న తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. కార్యకర్తలను కలిసిన తర్వాతే రాష్ట్రపార్టీ ముందుకు వెళ్తుంది. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా మనకు కోటిమంది సభ్యులున్నారు. చంద్రబాబునాయుడు పిలుపుతో పోరాడి సత్యవేడు నియోజకవర్గంలో విజయం సాధించాం. కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇస్తాం. మహానాడు నాటికి కమిటీలు ఏర్పాటు చేసుకుంటున్నాం అని స్పష్టం చేశారు.

### 10 నెలల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో 10 నెలల పాలనలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా వృద్ధులకు రూ.4వేలు పెన్షన్ ఇవ్వడం లేదు. ఒక్క ఏపీలో తప్ప. దేశంలో ఎక్కడా వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వడం లేదు. ఒక్క మన రాష్ట్రంలో తప్ప. మంచానికే పరిమితమైన వారికి ఎక్కడా రూ.15వేలు పెన్షన్ ఇవ్వడం లేదు. ఒక్క ఏపీలోనే ఇస్తున్నాం. జులై నుంచి అర్హులందరికీ పెన్షన్ అందిస్తాం. రేషన్ కార్డుల జారీప్రక్రియ కూడా చేపడతాం. వచ్చే రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాలు అమలుచేస్తామని మంత్రి లోకేష్ ప్రకటించారు.

### కలిసికట్టుగా కూర్చొని సమస్యలు పరిష్కరించుకుందాం

పార్టీలో సంస్కరణల కోసం చాలా కష్టపడుతున్నా. ఏ నిర్ణయమైనా కలిసికట్టుగా కూర్చొని సమస్యలు పరిష్కరించుకుందాం. అలిగి ఇంట్లో పడుకోవద్దు. 2019నుంచి 2024 వరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. చంద్రబాబుని,నన్ను అనేక ఇబ్బందులు పెట్టారు. గాజువాకలో పల్లా శ్రీనివాసరావును ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాం. నియోజకవర్గంలో ప్రత్యేక సమస్యలున్నాయి. అందుకే ఇద్దరు పరిశీలకులను నియమించాం. ఇక్కడ జరిగే ప్రతి విషయం మన అధ్యక్షుడికి తెలుసు. ఆయన కూడా కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కలిసి మాట్లాడుకుని మన సమస్యలు మనమే పరిష్కరించుకుందామని లోకేష్ కార్యకర్తలకు సూచించారు.

### ప్రధాని మన కోరికలు నెరవేరుస్తున్నారు

రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పాడ్డాం. ప్రధాని మన అన్ని కోరికలు నెరవేరుస్తున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వలేదు. మనం అమరావతి కడుతున్నాం.. మనమే అమరావతి కడుతున్నాం అని మొన్నటి సభలో ప్రధాని వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు పవనన్న కృషిచేస్తున్నారు. మనకోసం, మన పిల్లల భవిష్యత్ కోసం 75 ఏళ్ల వయసులో చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారు. ఆయనకు అండగా నిలిచేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జోన్ ఇంఛార్జ్ దీపక్‌రెడ్డి, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్, పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, బాబు, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీపతిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భారత దళాలకు శాల్యూట్

### - సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): పీవోకే, పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల శిబిరాలపై భారత సైన్యం వీరోచిత దాడులు జరపడాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఈమేరకు బుధవారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'పహల్గామ్ ఉగ్రవాద దాడికి వేగంగా ప్రతీకారం తీర్చుకున్న భారత సాయుధ దళాల వీరులకు గర్వంగా వందనం చేస్తున్నాను. వారి అసమాన ధైర్యం, ఖచ్చితత్వంతో.. ఉక్కు సంకల్పంతో భారత్ తనను తాను రక్షించుకుంటుందని మళ్లీ నిరూపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ నాయకత్వంలో, ప్రపంచం మన బలాన్ని, దృఢ సంకల్పాన్ని చూసింది. మన దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడి, మన సాయుధ దళాలకు దృఢంగా మద్దతిస్తోంది. జైహింద్' అంటూ పేర్కొన్నారు.

## భారత నేలపై పాక్ మొక్క కూడా పీకలేదు

### 'ఆపరేషన్ సిందూర్'పై లోకేష్ ఆసక్తికర వీడియో



అమరావతి (చైతన్య రథం): పాక్ ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్‌పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై హర్షం వ్యక్తంచేశారు. "మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ" అని పేర్కొంటూ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను లోకేష్ పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్ "భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రతపట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈభూమిపై ఏ శక్తి మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదు" అని పేర్కొన్నారు.










INDIA'S NO.1
TILE COMPANY


















IndianOil





OPERATION SINDOOR

చైతన్యరథం

- పీవోకే, పాక్‌లోని 9 ఉగ్రశిబిరాలపై భారత్ దాడులు
- 90మంది హతమైనట్టు వినిపిస్తోన్న కథనాలు
- జైషే మహ్మద్, లష్కర్ ఈ తోయిబాకు బలమైన దెబ్బ
- పహల్గాంకు ప్రతీకార చర్యగా ప్రకటించిన భారత్
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 'భారత్ మాతాకీ జై' నినాదంతో మార్మోగుతున్న దేశం
- 'న్యాయం జరిగింది' అంటూ ఎక్స్ పోస్టులో భారత ఆర్మీ
- రాష్ట్రపతి ముర్ముకు పరిస్థితి వివరించిన ప్రధాని
- సరిహద్దు రాష్ట్రాలతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన షా

# నవనాడులు తెగిపడేలా..

# ఆపరేషన్ సిందూర్

పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులకు దిగింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదు పాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయా లపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. దేశవ్యాప్తంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న వేళ ఈ దాడులు చేయడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. "ఆపరేషన్. సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో దేశం మార్మోగింది.

భారత దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్.. చీకటి పొరలు చీల్చుకొని సూర్యుడు పొద్దు పొడిచే కొద్దీ మెల్లగా బాహ్య ప్రపంచానికి తెలుస్తోంది. ఇప్పటివరకు అక్కడ 70నుంచి 90మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్టు వార్తలొస్తున్నాయి. బవహల్పూర్ (జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక ఉగ్రవాదులు చని పోయినట్లు సమాచారం. ఈ రెండుచోట్లా ఒక్కో క్యాంపులో 25నుంచి 30మంది మృత్యువాతపడినట్టు తెలుస్తోంది. వీటిల్లో మర్కజ్ తొయిబా మదర్సా అత్యంత కీలకమైంది. దీనిని లష్కరే తొయిబా ప్రధాన కార్యాలయంగా వాడుతుంటారు. ఇక బవహల్పూర్ లోని ఉస్మాన్ ఓ అలి క్యాంప్ జైషే ఉగ్రవాద సంస్థకు అత్యంత కీలకమైంది. ఇది 18 ఎకరాల్లో విస్తరించి ఉంది. వాస్తవానికి దీనిని 2019లోనే భారత్ లక్ష్యంగా చేసుకోవాలనుకుంది.. కానీ, నాడు చివర్లో వదిలేసింది. ఈసారి మాత్రం దానిని నేలమట్టం చేసింది. ఇప్పటివరకు తొమ్మిది స్థావరాల్లో 90 మంది వరకు మరణించినట్టు వార్తలొస్తున్నాయి. భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పాక్‌కు జరిగిన నష్టాన్ని జాగ్రత్తగా అంచనా వేస్తోంది.

పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణశాఖ ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. మెరుపు దాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దాడులు చేపట్టిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను భారత్ సైన్యం ఇంకా వెల్లడించలేదు. మరోవైపు భారత్‌లోని శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలను భారత్ మూసి వేసినట్టు సమాచారం. మరోవైపు సరిహద్దులోని పూంచ్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. దీంతో భారత్ సైతం గట్టిగా తిప్పికొడుతోంది. ఎల్వోసీ వెంట ఇరు దేశాల సైనికుల కాల్పులతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిద్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తొయిబాకు హెడ్ క్వార్టర్స్ ఉంది. ఇక పంజాబ్ ప్రావిన్స్‌లోని బహవల్పూర్ మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్ -ఎ- మహ్మద్ స్థావరం ఉంది.

## ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ప్రధాని మోదీ

'ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను సైన్యం విజయవంతంగా విధ్వంసం చేసింది. భారత్ మెరుపుదాడుల నేపథ్యంలో పాక్ సైన్యం సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడింది. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వాయు రక్షణ వ్యవస్థ సన్నద్ధంగా ఉంది. ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని సుస్పష్టంగా పేర్కొంది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబాల్ మాట్లాడారు. మరోవైపు ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులకు స్పందించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. భార్-పాక్ మధ్య ఉద్రిక్తతలు త్వరలో సమసిపోవాలన్నారు.

ఇదిలావుంటే, బుధవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ప్రధాని మోదీ మంత్రులకు పరిస్థితిని వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర'న్ను అభివర్ణించారని సమాచారం. పీవోకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమైన క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది.



## రాష్ట్రపతితో ప్రధాని మోదీ భేటీ

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడులగురించి రాష్ట్రపతికి వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్టు సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంశాఖ మంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తదితరులు భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాలకైనా తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశమై ప్రస్తుత పరిణామాలపై చర్చించింది.

## పహల్గాంకు ఇది సమాధానం: అమిత్ షా

హోంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా స్పందించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాదులు పాల్పడిన దారుణ హత్యలకు భారత్ స్పందనే ఈ ఆపరేషన్ అని వ్యాఖ్యానించారు. "దేశ భద్రతా బలగాల చర్యలపై ఎంతో గర్వంగా ఉంది. పహల్గాంలో చోటుచేసుకున్న దారుణ హత్యలకు ప్రతిస్పందనే ఈ ఆపరేషన్. భారత్‌పై, దేశ ప్రజలపై జరిగే ఏదాడికైనా తగిన ప్రతిస్పందన ఇవ్వడానికి మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి భారత్ కట్టుబడి ఉంది" అని వెల్లడించారు. ఉగ్రదాడితో భారత్‌లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఘటనకు ప్రతిగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మన బలగాలు పాక్‌పై విరుచుకుపడ్డాయి. ఈ ఆపరేషన్‌కు పెట్టిన పేరుతోనే పాక్‌కు బలమైన సందేశం పంపింది. ఈ పేరును ప్రధాని నరేంద్ర మోదీనే స్వయంగా పెట్టినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మన మహిళలు భర్తలను కోల్పోయారు. ఈ ఘాతుకానికి పొల్పడిన వారిని భారత్ ఎక్కడున్నా వదిలిపెట్టదు అనేలా మన ప్రతిస్పందన కచ్చితంగా కనిపించాలి అని ప్రధాని అధికారులకు స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది.

## సరిహద్దు రాష్ట్రాలతో అమిత్ షా సమీక్ష

ఉగ్రవాదాన్ని సహించేదే లేదన్నది మోదీ ప్రభుత్వ విధానమని, 'ఆపరేషన్ సిందూర్ దీనికి నిదర్శనమని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానిం చారు. భారత సరిహద్దులను, సైన్యాన్ని, పౌరులను సవాలు చేసే వారికి ఈ సైనిక చర్యే తగిన సమాధాన మని చెప్పారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదం అణచివేత విషయంలో ప్రపంచానికి బలమైన సందేశాన్ని చేరవేశామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో అమిత్ షా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.

'ఆపరేషన్ సిందూర్' విజయవంతంపై ప్రధాని మోదీని, త్రివిధ దళాలను సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రులు అభినందించారని కేంద్ర హెూంశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. సమావేశంలో భాగంగా దేశ అంతర్గత భద్రత పరిస్థితులనూ కేంద్ర మంత్రి అమిత్ షా సమీక్షించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భద్రతాసిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, పకడ్బందీ నిఘాఉంచాలని ఆదేశించినట్లు తెలిపాయి. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు, జమ్మూకశ్మీర్, లద్దాఖ్ల లెఫ్టినెంట్ గవర్నర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తుడిచిపెట్టుకుపోయిన మసూద్ ఫ్యామిలీ

పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంతో రగిలిపోయిన భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని నేలమట్టం చేసింది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిపిన దాడిలో 14మంది మృతిచెందినట్లు సమాచా రం. ఇందులో 10మంది మసూద్ కుటుంబసభ్య లేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ సోదరి, ఆమె భర్త, మసూద్ మేనల్లుడు, అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ కథనాలు పేర్కొ న్నాయి. వీరితోపాటు అజార్ అత్యంత సన్నిహితులు కూడా నలుగురు మరణించినట్టు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన లేదు.



## జైషే ప్రధాన కేంద్రంపై దాడులు..

భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు సుమారు 100 కిలో మీటర్ల దూరంలోవున్న బహవల్పూర్లోని మర్కజ్ సుబాన్ పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్ క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహాభారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారని సమాచారం. ఆభవనాన్ని మసూద్ తన ఇంటిగా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్ 2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా అందులోనే ఉంటున్నట్టు సమాచారం. దాదాపు 600మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది.



# నవనాడులు తెగిపడేలా...

ఉగ్రస్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి భారత్ జరిపిన మెరుపు దాడులతో దాయాది ఒక్కసారిగా ఉలిక్కిపడింది. 'ఆపరేషన్ సిందూర్ పేరుతో జరిపిన దాడుల్లో పాక్‌లోని 9 కీలక ఉగ్ర స్థావరాలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల లోపువున్న క్యాంపులను టార్గెట్ చేసింది. పాకిస్థాన్‌లోని 4, పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని 5 స్థావరాలను ధ్వంసం చేసింది. ఇందులో జైషే మహ్మద్‌కు చెందిన నాలుగు, లష్కరే తోయిబాకు చెందిన 4 క్యాంపులున్నాయి. రెండు హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరాలున్నాయి. దాడులు జరిపిన స్థావరాలు ఇవీ..

**బహావల్పూర్లోని మర్కజ్ సుబాన్:**


ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు చెందిన ప్రధాన కార్యాలయంగా పేర్కొంటారు.

**మురిద్కేలోని మర్కాజ్ తోయిబా:**

సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. ఇక్కడే 26/11 ముంబయి దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు తలదాచుకున్నారని సమాచారం.

**సియల్‌కోట్‌లోని మెహ మూనా జోయా:**

అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ దూరంలోవున్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలున్నాయి.




**కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం:**

నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. 20 ఏప్రిల్ 2023న పూంచ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణమని సమాచారం.

**కోట్లిలోని మస్కర్ రహేల్ షహీద్:**

పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బరాక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు సమాచారం.

**ముజఫరాబాద్లోని షవాయ్ నల్లాహ:**

పాక్ ఆక్రమిత కశ్మీర్లోని తంగ్‌టర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. ఇక్కడే లష్కరే కేడర్ నియామకాలు, శిక్షణవంటివి చేపడుతున్నారు. 2000 నుంచి ఇక్కడ కార్యకలాపాలు సాగిస్తున్నారు.

**బర్నాలలోని మర్కాజ్ అహే హదిత్ ఉగ్ర స్థావరం:**

ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పూంచ్-రాజౌరీ-రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్టు సమాచారం.

**ముజఫరాబాద్ లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం:**

పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్ ఎదురుగా ఉంటుంది. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.

**తెహ్రా కలాన్‌లోని సర్జల్:**

జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు.

**గత దాడుల తీరులోనే**

గతంలో పుల్వామా, యురీ ఉగ్రఘటనలకు సంబంధించి భారత్ సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. ఈదఫా ఏకంగా పాకిస్థాన్ ఆయువుపట్టు పంజాబ్‌లో సైతం దాడులు చేయడం గమనార్హం. 1971 యుద్ధం అనంతరం భారత త్రివిధదళాలు సంయుక్తంగా సమన్వయంతో దాడులు నిర్వహించాయి. ఉగ్రవాదుల శిక్షణ వ్యవస్థను సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ దాడులతో లష్కరే, జైషేకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది.




# సిందూర్ సక్సెస్

- ఆపరేషన్ దిగ్విజమని ప్రకటించిన సైన్యం
- సైనిక శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదు
- పాక్ పౌరులకూ నష్టం వాటిల్లలేదు...
- ఇది ఆరంభం మాత్రమే: విక్రమ్ మిస్త్రీ

ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించినట్లు సైన్యం ప్రకటించింది. మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాతో మాట్లాడారు. నిఘావర్గాల నుంచి వచ్చిన అత్యంత కచ్చితమైన సమాచారంతోనే ఉగ్ర స్థావరాలపై దాడులు జరిపామని తెలిపారు. ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి శిక్షణ ఇచ్చిన శిబిరాలను ధ్వంసం చేశామన్నారు.

**సైనిక శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదు..**

'ఆపరేషన్ సిందూర్' జరిపిన తీరును కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వివరించారు. "పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. గత 30 ఏళ్లుగా పాక్ ఉగ్రమూకలకు సౌకర్యాలు కల్పిస్తోంది. ఆ దేశంతోపాటు పీఓకేలోనూ ఉగ్ర శిబిరాలున్నాయి. నిఘావర్గాల సాయంతో మొత్తం 21 స్థావరాలను గుర్తించాం. అందులో తొమ్మిదింటిని లక్ష్యంగా చేసుకున్నాం. కేవలం ఉగ్ర శిబిరాలపైనే దాడులు చేశాం. పాక్ పౌరులకు హాని కలగని రీతిలో వీటిని నిర్వహించాం సైనిక శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదు. అర్ధరాత్రి 1.05-1.30 గంటల మధ్య ఈ ఆపరేషన్ జరిగింది. భారత్ టార్గెట్ చేసిన వాటిల్లో.. లాహోరు 40 కిలోమీటర్ల దూరంలోని మురిద్కేలోగల లష్కరే తోయిబా ఉగ్ర శిబిరం కూడా ఉంది. ఇక్కడ 26/11 ముంబయి దాడులకు పాల్పలడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ శిక్షణ తీసుకున్నారు" అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.

**ఇది ఆరంభం మాత్రమే: మిస్త్రీ**

"పహల్గాం ఘటనలో 26మందిని ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారు. కుటుంబసభ్యుల కళ్లముందే అతి కిరాతకంగా పర్యాటకులను చంపేశారు. జమ్మూకశ్మీర్లో కొంతకాలంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోంది. దాన్ని అడ్డుకోవాలన్న లక్ష్యంతోనే ఉగ్రదాడికి పాల్పడ్డారు. మత ఘర్షణలను రెచ్చగొట్టే విధంగా మారణహోమానికి పాల్పడ్డారు. ఈ ఘటనతో యావత్ దేశం రగిలిపోయింది. పహల్గాం దాడిపై దర్యాప్తు చేపట్టగా.. దీని వెనుక పాక్ హస్తం ఉన్నట్టు బయటపడింది. ఉగ్రమూకలకు పాక్ అండగా నిలుస్తోంది. పహల్గాం దాడికి తామే కారణమంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకుంది. టీఆర్ఎఫ్‌కు పాక్ అండదండలున్నాయి. లష్కరే తోయిబా, జైషే మహ్మద్‌పై ఇప్పటికే నిషేధం ఉంది. ఉగ్ర సంస్థలపై నిషేధం ఉండటంతో టీఆర్ఎఫ్ పేరుతో ఆయా ముఠాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదుల కార్యకలాపాలను నిఘా సంస్థలు ట్రాక్ చేశాయి. భారత్‌పై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని సంకేతాలిచ్చాయి. వాటిని అడ్డుకోవడం, ఉగ్రవాద సమస్యను పరిష్కరించడం అత్యవసరమని భావించాం. కచ్చితమైన నిఘా సమాచారంతో ఉగ్ర స్థావరాలను గుర్తించి ధ్వంసం చేశాం. ఇది ఆరంభం మాత్రమే. పాక్ ఆర్మీ మద్దతు ఉన్న ఉగ్ర శిబిరాలను భారత సైన్యం సమూలంగా ధ్వంసం చేస్తుందని విశ్వాసంగా ఉన్నాం. అప్పుడే ఉగ్రవాదాన్ని అడ్డుకోగలం" అని మిస్త్రీ వెల్లడించారు.

**దాడుల దృశ్యాలు మీడియాకు..**

మీడియా సమావేశంలో 'ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన దృశ్యాలను చూపించారు. సమావేశానికి ముందు గతంలో భారత్ జరిపిన మెరుపు దాడుల వీడియోలను ప్రదర్శించారు. ఈ ఆపరేషన్ వివరాలను కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు వెల్లడించారు. చరిత్రలో తొలిసారి మిలిటరీ ఆపరేషన్ సంగతులను మహిళా అధికారులు వెల్లడించడం విశేషం. ఈ ఆపరేషన్‌కు కూడా 'సిందూర్' అని పేరు పెట్టి బలమైన సందేశమిచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు.



## పాక్ విచక్షణారహిత కాల్పులు

# 15మంది భారత పౌరులు మృతి

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై భారత బలగాలు దీటుగా స్పందించాయి. 'ఆపరేషన్ సిందూర్' పేరిట తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడ్డారు. ఈ దాడి తర్వాత కూడా పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతున్నారు. ఈ ఘటనలో 15మంది భారత పౌరులు మృతి చెందగా.. పలువురు గాయపడినట్టు భారత ఆర్మీ వెల్లడించింది. ఈ తరుణంలో కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవులోవున్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ప్రాణాలు తీశారు. అప్పట్నుంచే పాకిస్థాన్‌పై అన్నివైపులా భారత్ ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో హాట్ టాపిక్‌గా మారింది. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారంటూ కేంద్ర ప్రభుత్వాన్ని, భద్రతా బలగాలకు ప్రశంసలు దక్కుతున్నాయి..

# ముందుంది.. అసలు సినిమా

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ.. సినిమా అప్పుడే అయిపోలేదు.. ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మరోవైపు మాజీ చీఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి మాట్లాడుతూ.. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా



ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని... కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధంలాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌లనుంచి ఈ తరహా స్పందన రావడం గమనార్హం.




చైతన్యరథం

# అప్పుడూ అంతే.. ఇప్పుడూ అంతే

## ఫలించిన ప్రధాని మోదీ వ్యూహం - బాలాకోట్, సిందూర్.. ఒకటే స్టయిల్



పహల్గాం ఉగ్ర దాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్'తో యావత్ భారతదేశం హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తోంది. దాయాదిని ఏమార్చి.. అత్యంత పకడ్బంధీగా అమలు చేసిన వ్యూహాలు కీలకంగా నిలిచాయి. బాలాకోట్ దాడులకు ముందు కూడా ఇలాంటి వ్యూహాలనే ప్రధాని అమలుచేశారు. దాడులకు ముందు ప్రశాంతమైన ప్రవర్తనతో దాయాదిని మరోసారి ఏమార్చారు. ఈ దాడులతో పాక్ షాక్‌కు గురికాక తప్పలేదు. బాలాకోట్ దాడి, ఆపరేషన్ సిందూర్ మధ్య ఎన్నో పోలికలున్నాయి. అయితే.. వీటిని దాయాది పాకిస్థాన్ పసిగట్టడంలో విఫలమైంది. మోదీ వ్యూహాలను అంచనా వేయడంలో వెనకబడింది. పాక్ దృష్టి మరల్చి దెబ్బకొట్టడంలో భారత ప్రధాని మోదీ మరోసారి పైచేయి సాధించారు. దీంతో దాయాది ఏమరపాటుగా ఉన్న వేళ ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది.

### బాలాకోట్ దాడులకు ముందు..

పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా 2019 ఫిబ్రవరి 26న బాలాకోట్‌పై భారత్ దాడులు చేసింది. ఆ దాడికి 48 గంటల ముందు ప్రధాని మోదీ ఎప్పటిలానే ఎంతో ప్రశాంతంగా తన పనుల్లో నిమగ్నమయ్యారు. ఫిబ్రవరి 25న ఆయన ఢిల్లీలో జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని జాతికి అంకితం చేశారు. భారత సాయుధ దళాల పరాక్రమం గురించి మాట్లాడినప్పటికీ.. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై జరగబోయే దాడుల గురించి ఎలాంటి సూచనలు చేయలేదు. ఆ రోజు రాత్రి 9 గంటలకు భారత వాయుసేన దాడులకు సిద్ధమవుతుండగా.. ప్రధాని మోదీ ఢిల్లీలో ఓ మీడియా బృందం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అభివృద్ధి. భారత ఆకాంక్షలు, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత సంకల్పం గురించి మాట్లాడారు. అయితే ఆ సమయంలో ప్రధాని ముఖంలో ఎలాంటి ఆందోళనా లేదు. ఎంతో ప్రశాంతంగా కనిపించారు. ఆ తర్వాత భారత బలగాలు తాము చేయాల్సిన పనిని విజయవంతంగా ముగించాయి.

### ఇప్పుడూ అలానే..

బాలాకోట్ దాడికి ముందు ప్రధాని మోదీ ప్రవర్తన ఎలా ఉందో.. ఇప్పుడూ అలానే ఎంతో ప్రశాంతంగా కనిపించారు. అప్పుడు పాల్గొన్నట్టే దాడికి ఒకరోజు ముందు ఓ మీడియా సంస్థ నిర్వహించిన సమావేశంలో మోదీ పాల్గొన్నారు. మంగళవారం రాత్రి ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించిన 'ఇండియా ఎట్ 2047' సదస్సులో మోదీ మాట్లాడారు. భారత జలాలను ఇకనుంచి దేశం దాటనివ్వబోమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల కోసమే వాటిని వినియోగిస్తామని తేల్చి చెప్పారు. దాదాపు 30 నిమిషాలపాటు సాగిన ప్రసంగంలో.. ప్రధాని ముఖంలో ఎక్కడా ఆందోళన కనిపించలేదు.

మరోవైపు దేశవ్యాప్తంగా యుద్ధ సన్నద్ధతపై ప్రజలకు అవగాహన కల్పించే మాక్ డ్రిల్సును అంతకుముందు ప్రకటించారు. ఇలాంటి కార్యక్రమాలతో.. దేశ ప్రజలను సైనిక చర్యకు, దాని పరిణామాలకు మోదీ సిద్ధం చేస్తున్నారనే సూచనలు మాత్రమే ప్రత్యర్థుల్లోకి వెళ్లాయి. అయితే.. ఇవన్నీ దాయాదిని ఏమార్చడానికి ఒక వ్యూహం మాత్రమేనని నిపుణులు పేర్కొంటున్నారు. వీటిని పసిగట్టడంలో.. అప్పుడు బాలాకోట్ దాడుల సమయంలోనూ.. ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాకిస్థాన్ పూర్తిగా విఫలమైంది. దీంతో దాయాది దృష్టి మరల్చి దాడి చేయడంలో మరోసారి భారత బలగాలు పైచేయి సాధించాయి.



## ఇదీ జైషే శిబిరం పరిస్థితి

పహల్గాం ఉగ్రదాడికి భారత్ బదులు తీర్చుకుంది. లష్కరే తోయిబా, జైషే ఉగ్రముఠాలే లక్ష్యంగా వాటి స్థావరాలపై బాంబులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్ పేరుతో జరిపిన మెరుపుదాడులతో ఈ ఉగ్రసంస్థలకు గట్టి దెబ్బ తగిలింది. ముఖ్యంగా బహావల్పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై దాడిని భారీ విజయంగా చెప్పొచ్చు. దాడుల్లో ఈ స్థావరం ధ్వంసమైంది. అందుకు సంబంధించిన దృశ్యాలను భాజపా ఐటీ విభాగం ఇన్చార్జ్ అమిత్ మాలవీయ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. "పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని బహావల్పూర్‌లోగల మర్కజ్ సుబాన్.. జైషే ముఠా హెడ్‌క్వార్టర్. ఈ ఉగ్రశిబిరంలోనే జైషే అనేక ఉగ్ర కుట్రలకు పథక రచన చేసింది. 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడికి కూడా ఇక్కడే ప్లాన్ చేశారు. ఆ దాడికి పాల్పడిన వారికి ఇక్కడే శిక్షణ అందించారు. ఇప్పుడు ఆ స్థావరాన్ని ధ్వంసం చేశాం" అని మాలవీయ రాసుకొచ్చారు. ఆపరేషన్‌కు ముందు, తర్వాత ఆ ఉగ్ర శిబిరం ఎలా ఉందో వీడియోలో చూడొచ్చు. దాడి కారణంగా భవనం దెబ్బతింది. గోడలు కూలిపోవడంతో పాటు భారీ గొయ్యి ఏర్పడింది. ఇదే స్థావరంలో జైషే చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10మందితో పాటు అతడి మరో నలుగురు అనుచరులు మృతిచెందినట్లు వార్తలు వచ్చాయి. ఈ శిబిరాన్ని మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తున్నాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటున్నట్లు సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది..

# భారత్ సత్తాకు సంకేతం!

## ఎన్నడూ ఎరుగని, ఊహించని ఆపరేషన్ సిందూర్

భారత్ గతంలో జరిపిన మెరుపుదాడుల కంటే తాజాగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' పూర్తిగా భిన్నమైనది. 2016లో ఉరి ఉదంతం తరువాత నిర్వహించిన మెరుపుదాడులు, 2019లో బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ సహా గతంలో ఎన్నడూ ఇటువంటి దాడులు చేపట్టలేదు. సాంకేతికపరంగా ఈ ఆపరేషన్ అత్యంత బలమైనది.. ఖర్చుతో కూడుకొన్నది. అంతేకాదు.. ఉగ్రవాదం విషయంలో గతంలో అనుసరించిన వైఖరి పూర్తిగా మారిపోయిందనే బలమైన సంకేతం పాక్‌కు వెళ్లింది. "భారీ సంఖ్యలో ఉగ్రవాదులను హతమార్చడంతో.. టెర్రరిస్ట్ నెట్‌వర్క్, వాటి హ్యాండ్లర్లకు తీవ్ర హెచ్చరికలు వెళ్లినట్లైంది. దీంతోపాటు భారత్ అవసరమైతే ముందస్తుగా దాడి చేయగలదని.. పాక్‌లోని ఏ లక్ష్యం తమకు దూరం కాదని చెప్పినట్లైంది. దీంతోపాటు ఉగ్రదాడులకు ప్రతిస్పందించడమంటే కేవలం శక్తినే చూపబోమని.. టెర్రరిస్టుల కార్యకలాపాలు, ఇతర వనరుల పునాదులను పెకలించేస్తామని ఈ దాడులతో పేర్కొంది. అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించే 24 ఆయుధాలను భారత్ వినియోగించింది.



వీటిల్లో క్షిపణులు, బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లు ఉన్నాయి. మొత్తం తొమ్మిది ఉగ్రక్యాంప్‌లను ఏకకాలంలో ధ్వంసం చేశాయి. దాదాపు 90మందికి పైగా ఉగ్రవాదులు మరణించారు. మరో 60మంది వరకు గాయపడ్డారు. ఈ దాడి కోసం భారత్ ఇంటెలిజెన్స్ అధికారులు ఉపగ్రహ చిత్రాలను, హ్యూమన్ ఇంటెలిజెన్స్, ఉగ్ర కమ్యూనికేషన్లను విశ్లేషించి.. జైషే మహమ్మద్, లష్కరే వినియోగించే కాంప్లెక్సు గుర్తించారు. వీటితోపాటు ఆ ఉగ్ర సంస్థల ఆయుధ డిపోలను, బ్రెయిన్ వాషింగ్, స్లీపర్ సెల్ ప్లానింగ్ కేంద్రాలను నిర్ధరించుకొన్నారు. ఇక సరిహద్దులకు అత్యంత సమీపంలో ఉన్న స్థావరాలపై మానవ రహిత విమానాలతో కొన్ని రోజులుగా నిఘా ఉంచారు. ఆయుధాల ఎంపికలో కూడా అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలు ఛేదించేవాటినే ఎంచుకొన్నారు. స్కాల్ప్ క్రూజ్ మిసైల్, హ్యామర్ గైడెడ్ బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లను ఎంచుకొన్నారు. దాదాపు 25 నిమిషాలపాటు జరిగిన ఆపరేషన్లో అంతర్జాతీయ సరిహద్దులకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని బవహల్పూర్ జైషే క్యాంప్ సహా పలు స్థావరాలను నేలమట్టం చేసింది. ఇక్కడ పాక్ ఆర్మీ రెజిమెంటల్ సెంటర్ కూడా ఉంది. పాకిస్థాన్‌లో అత్యంత శక్తిమంతమైన పంజాబ్ ప్రావిన్స్‌లోనే నాలుగు టెర్రర్ క్యాంప్లను నేలమట్టం చేశారు.

## చరిత్ర సృష్టించిన సేన

### పాక్‌కు గట్టి జవాబు: రాజ్‌నాథ్

'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి జవాబిచ్చామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. రాత్రికిరాత్రి మన సైనికులు చరిత్ర సృష్టించారని కొనియాడారు. అలాగే సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు చెప్పారు. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు "మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారు. ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడులు చేసి సత్తా చాటారు. ఈ క్రమంలో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలిగించలేదు. ఉగ్ర శిబిరాలనే లక్ష్యంగా చేసుకున్నారు.



పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టుపెట్టాం. దేశ భద్రతకు భంగం కలిగించే చర్యలను సహించం. భారత్ లక్ష్యం పాక్ కాదు.. ఉగ్రవాదులు. ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సైనికులు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇక సరిహద్దు రాష్ట్రాల విషయంలో పూర్తి అప్రమత్తతతో ఉన్నాం" అని మంత్రి వెల్లడించారు.

## మిలటరీ రైళ్లపై అప్రమత్తం

### అడ్వయిజరీ జారీ చేసిన భారతీయ రైల్వే

పహల్గాం ఉగ్రదాడి తదనంతర పరిణామాలతో భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో భారత సైనిక రైళ్ల కదలికల గురించి తెలుసుకునేందుకు పాకిస్థాన్ నిఘా సంస్థలు ప్రయత్నించవచ్చన్న సమాచారంతో రైల్వేశాఖ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో రహస్య సమాచారాన్ని అనధికార వ్యక్తులతో పంచుకోవద్దని ఉద్యోగులను హెచ్చరించింది. ఇందుకు సంబంధించి మే 6న ఉద్యోగులకు, అడ్వైజరీ జారీ చేసిన రైల్వే శాఖ.. అటువంటి సమాచారం బహిర్గతం చేయడం జాతీ య భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని తెలిపిం ది. సైనిక ప్రత్యేక రైళ్ల కదలికలకు సంబంధించి కీలక సమాచారాన్ని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ సంస్థలు రాబట్టే అవకాశం ఉంది. రైల్వేలో మిలటరీ విభాగానికి తప్ప.. ఎటువంటి అనధికార వ్యక్తులకు ఆ సమాచారం ఇచ్చినా భద్రతా ఉల్లంఘనగా పరిగణిస్తాం. దాని వల్ల దేశ భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. సైనిక రైళ్ల కదలికల సమాచారానికి ఉన్న



ప్రాధాన్యం, తీవ్రత దృష్ట్యా దీని పై రైల్వే అధికారులు, సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలి" అని అన్ని రైల్వే జోన్ల ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్లకు రైల్వే బోర్డు సందేశం పంపించింది..

చైతన్యరథం

# యోగా టీచర్ ఉద్యోగాల పేరుతో టోకరా

**వైసీపీ ప్రభుత్వంలో నకిలీ పోస్టింగ్ ఆర్డర్లు - డబ్బు తిరిగి అడిగితే బొత్స పేరుతో బెదిరింపులు - ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల గోడు - అర్జీలు స్వీకరించిన మంత్రి అచ్చెన్నాయుడు**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్ర మంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు అర్జీలు స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో విజయ నగరం జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో యోగా టీచర్స్ ఉద్యోగాల పేరుతో తమ వద్ద రూ.3 లక్షల చొప్పున ఒక్కొక్కరి వద్ద వసూలు చేసి నకిలీ పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చి మోసం చేశారని ఎస్.సయ్యద్‌వలి, వై.లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు ఫిర్యాదు చేశారు. తమను మోసం చేసిన బుద్ధ యోగా హెల్త్ ఫౌండేషన్ వారిని డబ్బు తిరిగి ఇవ్వమని కోరగా వైసీపీ నాయ కులు లేళ్ల అప్పిరెడ్డి, అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్లు చెప్పి బెది రించారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

తమ గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని.. ఆ ఆక్రమణలు తొల గించాలని సబ్ కలెక్టర్ ఆదేశించినా కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం బుడ్డెపల్లి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి ఏడుకొం డలు ఫిర్యాదు చేశాడు

తన ఆస్తులను కబ్జా చేసేందుకు షణ్ముఖరెడ్డి అనే రౌడీ షీటర్ తన అనుచరులతో తమ కుటుంబాన్ని చంపేందుకు కుట్ర చేస్తున్నారని కర్నూలు జిల్లా ఆస్పరి మండలం తంగరడోన గ్రామానికి చెందిన జి.రంగారెడ్డి ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకుని తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల ముందు పుంగనూరు నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన సంద ర్భంగా తమపై పెట్టిన అక్రమ కేసులను తొలగించి తమ సమస్యను పరిష్కరించాలని చిత్తూరు జిల్లా పుంగనూరు మండలానికి చెందిన ఎస్.నూరుల్లా విజ్ఞప్తి చేశారు.

తాను టీడీపీలో చురుగ్గా తిరుగుతున్నానని ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాన్ని వైసీపీకి చెందిన వ్యక్తి రమేష్ ఆక్రమించుకున్నాడని సత్యసాయి జిల్లా గుదిబండ మండ లం కొంకల్లు గ్రామానికి చెందిన హెచ్.హనుమేష్ ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యలు తీసుకుని తనకు ఇంటి స్థలాన్ని అప్పగించాలని అభ్యర్థించాడు.

తమ భూమిని తమకు తెలియకుండా మరొకరికి అక్రమంగా ఆన్‌లైన్ చేశారని.. దానిని రద్దు చేసి తమ పేరుమీద ఆన్‌లైన్ చేయాలని ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పడమర గంగవరం గ్రామానికి చెందిన ఒంకా జయరామిరెడ్డి వినతిపత్రం ఇచ్చాడు.

వ్యవసాయ శాఖలో బదిలీలకు అవకాశం కల్పించాలని ఏపీ ఎంప్లాయీస్ అగ్రికల్చర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. పైస్థాయిలో వైసీపీ సానుభూతి అధికారులు కీలక పోస్టుల్లో ఉండి బదిలీలు జరగకుండా అడ్డుకుంటున్నారని, ప్రభుత్వ పథకాలు సక్ర మంగా రైతులకు అందకుండా చేస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా యత్నిస్తు న్నారని తెలిపారు.







### టీడీపీ కేంద్ర కార్యాలయంలో

## తొలిరోజు రాజకీయ శిక్షణ



అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం రాజకీయ శిక్షణ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టారు. రెండు రోజులపాటు జరగనున్న శిక్షణ కార్యక్రమం తొలిరోజు శాసనమండలి సభ్యులు, హెచ్ఆర్డీ ఇన్‌ఛార్జ్ వేపాడ చిరంజీవి రావు పర్యవేక్షణలో విజయవంతంగా ముగిసింది. ఐదు జోన్‌లలో ఒక్కో నియోజకవర్గాన్ని తీసుకొని శిక్షణ ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగా తొలిరోజు శిక్షణా కార్యక్రమంలో మొదటిగా తెనాలి నియోజకవర్గానికి చెందిన 48మంది నాయకులకు కేంద్ర పార్టీ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, విజన్ 2047 ఆవశ్యకతలను గురించి టీడీపీ నేతలు వివరించారు. శిక్షణ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, టీడీపీ కేంద్ర కార్యాలయ సెక్రటరీ పరిచూర్ అశోక్ బాబు, శాసనమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత లక్ష్యంగా కుట్టు శిక్షణ

***పారదర్శకంగా టెండర్ల ఖరారు, ఏజన్సీల ఎంపిక - నిర్ణీత లక్ష్యాన్ని మించి శిక్షణకు అనూహ్య స్పందన - బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి సవిత***

అమరావతి (చైతన్యరథం): ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళల సాధికారిత లక్ష్యంగా కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతుం దని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బుధ వారం సచివాలయంలోని తన చాంబర్‌లో మీడియాతో ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి పలు కార్య క్రమాలను అమలు చేయడం జరుగుచున్నదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీ సంక్షేమానికి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.48వేల కోట్ల బడ్జెట్‌ను కేటా యించడం జరిగిందన్నారు. అదేవిధంగా మహిళా సాధి కారతకై పెద్దఎత్తున కుట్టు శిక్షణ కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుచుతుందన్నారు. ఈ కార్యక్రమా నికి మహిళల నుంచి అనూహ్యమైన స్పందన వస్తుంద న్నారు. దాదాపు 1,02,800 మందికి కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని అందజేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకో గా, ఇప్పటికే దాదాపు 3.36 లక్షల మంది కుట్టు శిక్షణ పొందేందుకు తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 720 కేంద్రాల్లో కుట్టు శిక్షణా కార్యక్రమాలను అం దజేయడం జరుగుచున్నదన్నారు. ఎంతో పారదర్శ కంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తుంటే ప్రతిపక్ష నాయకులు విమర్శించడం సమంజసం కాదన్నారు. జీవో 94లో నిర్దే శించబడిన విధంగా టెండర్ డాక్యుమెంట్ తయారు చేయటం నుంచి స్కిల్ ట్రైనింగ్ భాగస్వాములను ఎంపిక చేసి సంబంధిత శిక్షణ కార్యక్రమాన్ని అప్పగించే వరకు విధివిధానాలు పాటించటం జరిగిందన్నారు. ఈ టెండర్ ప్రక్రియలో అర్హత సాధించిన ఎల్.1, ఎల్.2, ఎల్.3 బిడ్డర్‌లను ఎంప్యానల్‌మెంట్ చేయడమైందన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు ఒక గంట శిక్షణ ప్రక్రియకు రూ.49 నిర్ణయించగా 360 గంటల శిక్షణకు రూ.17,640 కాగా, ఎంపిక చేయబడిన సంస్థలకు రూ. 15,599గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. టెండర్ ప్రక్రియకు ముందు ప్రభు త్వం ఆమోదించబడిన యూనిట్ విలువ రూ.25 వేలు అయినప్పటికీ.. టెండర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎల్ 1 రేటు ప్రకారం ట్రైనింగ్ ఖర్చులు, ఐఎస్ఐ ప్రామాణికం కలిగిన నాణ్యమైన కుట్టు మిషన్ (రెండేళ్ల వారంటీతో) వెరసి ఒక్కొక్కరికి రూ.21,798 చొప్పున రాష్ట్రస్థాయి టెండర్ కమిటీ ఆమోదించడం జరిగిందని వివరించారు. శిక్షణ నిర్వహణ విషయంలో ఏపీసీఎఫ్ ఎస్ఎస్ వారి సహకారంతో ఆధార్ బేస్డ్ ఫేషియల్ రెక గ్నిషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రతిరోజు శిక్షణ ప్రారంభ సమయం, ముగింపు సమయంలో రెండు పర్యాయాలు అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుంద న్నారు. కుట్టుమిషన్లను శిక్షణా కార్యక్రమం పూర్తి అయిన పిదప 75 శాతం హాజరు సాధించిన మహిళలకు మాత్రమే అందజేయడం జరుగుతుంద న్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందే వారికి అవస రమైన టేపు, కత్తెర, స్కేల్ తదితర ఉపకరణాలను సంబంధిత స్కిల్ ట్రైనింగ్ పార్టనర్ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. అద్దె భవనాలకు చెల్లించవలసిన అద్దెను కూడా శిక్షణ భాగస్వామ్యులు చెల్లిస్తున్నారన్నారు. సీడాప్, ఏపీఐటీసీవో, దీనదయాళ్ గ్రామీణ కౌశల యోజన సంస్థలు కూడా వివిధ ప్రైవేటు శిక్షణ భాగస్వాముల ద్వారానే కుట్టు శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ కుట్టు శిక్షణ



కార్యక్రమంలో మొబిలైజేషన్ అడ్వాన్స్ చెల్లించడం లేదన్నారు. శిక్షణ కార్యక్రమం ప్రారంభమైన 10 రోజుల తర్వాత 75% అటెండెన్స్ ఉన్న అభ్యర్థులకు సంబంధించి శిక్షణ రుసుం 35 %, 30 రోజుల శిక్షణ అనంతరం 75% అటెండెన్స్ ఉన్న అభ్యర్థుల తాలూకు 35% చెల్లించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు కుట్టు మిషన్ల ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత బిల్లులను అధికారుల ధృవీకరణ తర్వాత మిగిలిన సొమ్మును చెల్లించనున్నట్లు తెలిపారు.

చైతన్యరథం

# రూ.100 కోట్లతో సబ్ స్టేషన్లు

- **నాణ్యమైన విద్యుత్ అందించడమే సర్కారు లక్ష్యం**
- **అభివృద్ధిని కాంచలేని కళ్లున్న కబోది వైసీపీ**
- **ఇసుక దోపిడీకే గుండ్లకమ్మ గేట్లు విరగ్గొట్టారు**
- **ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం**

పాలకొల్లు (చైతన్య రథం): అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే సుమారు రూ.100 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్‌లను నిర్మించినట్టు ఇంధన మంత్రి, పశ్చిమ గోదావరి ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో విద్యుత్ అవసరాలకు తగినట్లుగా నిర్మాణాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. బుధవారం పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు నియోజకవర్గంలో సహచర మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. అనంతరం రూ.2.83 కోట్లతో నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్‌ను పాల కొల్లు రూరల్ నాగరాజుపేటలో మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.... ఆక్వా రైతులపై గత ప్రభుత్వం సాధించిన కక్ష సాధింపుపై మండిపడ్డారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఇతర పంటలతోపాటు ఆక్వా రంగం కూడా చాలా ప్రాధాన్యత కలిగిందన్నారు. అయితే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆక్వా రైతులు ఐదేళ్లపాటు విద్యుత్ సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ఆక్వా రైతుల కష్టాలు చూసిన సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో యూనిట్ కేవలం రూ.1.50లకే అందిస్తామని హామీ ఇచ్చినట్టు మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు





చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

### వైసీపీ నేతలకు అభివృద్ధి కనిపించడం లేదా?

అధికారంలోకి వచ్చిన తరువాత కూటమి నేతలు ఏం చేస్తున్నారని వైసీపీ నేతలు పదే పదే ప్రశ్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. తొమ్మిది నెలలుగా చేస్తున్న అభివృద్ధి వైసీపీ నేతలకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛ న్లను కేవలం ఒక్క సంతకంతోనే పెంచామని మంత్రి గుర్తు చేశారు. జగన్ మోహన్‌రెడ్డి వెయ్యి రూపాయిల పింఛను పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకుంటే.. తాము కేవలం ఒక్క సంతకంతో పెంచామని అన్నారు. అంతే గాకుండా కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారులకు సుమారు రూ.800 కోట్ల ఖర్చు చేసిన మరమ్మత్తులు చేశామన్నారు. మరో రూ.600 కోట్లు రహదారుల కోసం మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం గుంతల రోడ్లపై తట్ట మట్టి కూడా వేయలేదని ఎద్దేవా చేశారు. వైసీపీ నాయకులు ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు విరగగొట్టి ఇసుక దోపిడీ చేశారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట కాలువల్లో పూడికతీత పనులను కూడా పూర్తి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిస్థితిని నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకురాగానే మూడు మాసాల్లో పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గేట్లు బిగించిన అనంతరం 3 టీఎంసీ నీటిని నిల్వ పెట్టి ప్రాజెక్టుపై ఆధార పడి జీవించే వారి కోసం 20 లక్షల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు.

# రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విప్లవం



- **ఎంఎస్ఎంఈ పార్కులతో కొలువుల జాతర**
- **త్వరలో బీహెచ్ఈఎల్‌ను సీఎంతో ప్రారంభిస్తాం**
- **మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర**
- **పామర్రులో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన**

మచిలీపట్నం (చైతన్యరథం): ఉద్యోగం ఇవ్వడం కాదు.. ఉద్యోగాలిచ్చే స్థాయికి యువత ఎదగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలను సాకారం చేస్తామని మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పామర్రులో రూ.11.26 కోట్ల వ్యయంతో ఏర్పే చేసిన నూతన ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణాని కి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేశారు. పామర్రులో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు కోసం శ్రమించిన ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా కు అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా కుటుంబ ఆదాయం పెంచేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గతంలో చంద్రబాబు చొరవతో ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉద యించారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చా రు. గత ఐదేళ్లు అరాచక పాలన కారణంగా రాష్ట్ర ప్రగతి ప్రశ్నార్థకంగా మారింది. కుట్ర పూరితంగా భూములు వెనక్కి లాక్కోవడంతో పరిశ్రమలు తరలిపోయాయి. భూములు వెనక్కి లాక్కోవడంతో ఏపీలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటేనే భయ పడే పరిస్థితి నెలకొంది. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పురోభివృద్ధికి అడుగులు పడ్డాయి. ప్రభుత్వ చొరవతో రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకొస్తామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధి రాష్ట్రాన్ని కేంద్రంగా మార్చేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో బీహెచ్ఈఎల్ కంపెనీ పామర్రులో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు చొరవ తీసుకున్నారు. అయితే గత ఐదేళ్లు బీహెచ్ఈఎల్ పరిశ్రమ ప్రారంభానికి కూడా నోచుకోలేదు. త్వరలోనే ముఖ్యమంత్రితో ప్రారంభిస్తామని తెలిపారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టును తీర్చిదిద్దడం ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. పోర్టు ఆధారిత పరిశ్రమలను బందరులో ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన విధానాలను ప్రత్యేకంగా పరిశీలించి గుజరాత్‌లో అమలు చేసినట్లు ప్రధాని మోదీనే చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

### ఏపీలో కొలువుల జాతర

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలను ప్రోత్సహించడమే కూటమి సర్కార్ సంకల్పం. భవిష్యత్తును ముందుగా నా అంచనా వేసే అపర మేధావి నేడు మన ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇవ్వాలని గొప్ప ఆశయంతో ముందుకెళుతున్న విజనరీ లీడర్ చంద్రబాబు. రాళ్లు రప్పలు ఉన్న హైదరాబాద్ లాంటి ప్రాంతాన్ని నేడు దేశం మొత్తం తలెత్తి చూసేలా మార్చిన ఘనుడు. ఐదేళ్ల పాటు జగన్‌రెడ్డి వల్ల జరిగిన విధ్వంసంతో ఉద్యోగ, ఉపాధి రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భూములు వెనక్కి లాక్కోవడం, కమీషన్ల పేరుతో దండుకోవడం తో వచ్చిన పరిశ్రమల పారిపోయాయి. విద్యావం తులైన యువత ఖాళీగా ఉండకూడ దన్న లక్ష్యంతో నేడు కూటమి సర్కార్ పరిశ్రమ లను ప్రోత్సహిస్తుంది. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణాలను చేపట్టి ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పార్కుల ప్రధాన ఉద్దేశం. గత ప్రభుత్వం నిర్వాకంతో పామర్రులో బీహెచ్ఈఎల్ కంపెనీ ఆచరణకు నోచుకోలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ కల నెరవేరబోతుందని తెలిపారు. త్వరలోనే దేశం మొత్తం ఏపీ వైపు చూడబోతుంది. విజనరీ లీడర్ చంద్రబాబు ఆలోచనలతో దేశంలోనే ఒక ఉపాధి కేంద్రంగా ఏపీ మారబోతుందని తెలిపారు.

## హజ్ కమిటీతో యాత్రికులకు విస్తృత సేవలు

**- న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్**

**- కమిటీ చైర్మన్ హసన్‌బాషాకు సూచనలు**



అమరావతి(చైతన్యరథం): ఏపీ హజ్ కమిటీ ద్వారా హజ్ యాత్రికులకు వివిధ సేవలను విస్తృతంగా అందించాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్.ఎండి.ఫరూక్ పేర్కొన్నారు. వెలగపూడి సచి వాలయం మూడవ బ్లాక్‌లో ఉన్న మైనార్టీ సంక్షేమ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో ఇటీవల హజ్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన హాజీ షేక్ హసన్‌బాషా బుధవారం మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులకు ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, యాత్ర పూర్తి అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. మిగిలిన దశల్లో హజ్‌కు వెళ్లే వారి పర్యట నలకు సంబంధించిన వివరాలు, ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై మైనారిటీ శాఖ అధికార యంత్రాంగం, హజ్ కమిటీకి సంబంధించిన బృందం సంయుక్తంగా కార్యాచ రణ బద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హజ్ కమిటీ చైర్మన్ హసన్‌బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా మంత్రి ఫరూక్ సలహాలు సూచనలతో హజ్ కమిటీ ద్వారా విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## నేడు ఈదురుగాలులు, పిడుగులతో వర్షాలు

**రేపటి నుంచి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం**

అమరావతి(చైతన్యరథం): భిన్న వాతావరణ పరిస్థితుల్లో గురువారం రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు, 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. మరోవైపు గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40- 42 డిగ్రీల మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని, శుక్రవారం నుంచి ఉష్ణోగ్రతల తీవ్రత పెరిగే అవకాశం ఉంద ని తెలిపారు. శుక్రవారం 15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 28 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం సాయంత్రం 6 గంటల నాటికి అంబేద్కర్ కోనసీమ జిల్లా మధ్యకొంపలులో 86 మిమీ, రామచంద్రపురంలో 73.5 మిమీ, కొత్తపేటలో 64.5 మిమీ, శ్రీకాకుళం జిల్లా నివగాంలో 52 మిమీ, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 48.7 మిమీ, కాకినాడ జిల్లా పెద్దాపురంలో 44 మిమీ, తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరంలో 42.5 మిమీ చొప్పున వర్షపాతం నమో దైందన్నారు. వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురంలో 40.7, నంద్యాల జిల్లా గుల్లదుర్తి, కర్నూలు జిల్లా నేమకల్లులో 40.6, పల్నాడు జిల్లా కాకానిలో 40.2 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఈదురుగాలులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడ రాదని హెచ్చరించారు.

# పేదల విద్యపై స్పెషల్ ఫోకస్

## 'కార్పొరేట్'కు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల ఫలితాలు - సీఎం, విద్యా మంత్రి లక్ష్యం అదే..

- వచ్చే ఏడాదినుంచి విద్యార్థులకు భోజన పథకం
- కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలూ కల్పిస్తోంది
- గురుకులాలు, వసతి గృహాల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలి
- మంత్రి డోలా పిలుపు
- ఉత్తమ విద్యార్థులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందచేత





అమరావతి (చైతన్య రథం): కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు రావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 315మంది టెన్త్, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్లు అందించారు. ఇందులో 34మంది మెరిట్ విద్యార్థులకు మొదటి ప్రైజ్ రూ.20 వేలు, రెండో ప్రైజ్ రూ.15 వేలు, మూడో ప్రైజ్ రూ.10,000 వేల నగదు పురస్కారాలు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదు ప్రోత్సాహకాలు అందించటం ఇదే తొలిసారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు రావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు.

పేద విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మానవవనరుల మంత్రి నారా లోకేశ్‌లు పత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, మౌలిక ఏర్పాట్లు కొరకు రూ.143 కోట్లు ఖర్చుచేసామన్నారు. నీట్ ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాదినుంచి 10కి పెంచుతున్నామన్నారు. తద్వారా ఎక్కువమంది ఐఐటీ, నీట్ తదితర విద్యాసంస్థల్లో ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందన్నారు. ప్రతిభ ఎవరి సొంతం కాదని, సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులవల్ల ఆయా సంస్థలకు మంచి పేరు వచ్చిందన్నారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 94శాతం ఉత్తీర్ణత సాధించడం విద్యార్థుల, అధ్యాపకులు కృషికి నిదర్శనమన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు కాస్మోటిక్ కిట్స్, నాణ్యమైన బియ్యంతో భోజనం అందిస్తామన్నారు. గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యుల్ని నియమించామని తెలిపారు.

సంరక్షకులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ హాస్టళ్లలో వసతి కల్పిస్తున్నామన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వచ్చే ఏడాది గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా అధ్యాపకులు కృషి చేయాలని మంత్రి డోలా అన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్, వి ప్రసన్న వెంకటేష్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య వేణి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి జి గౌతమి, సంచాలకులు ఎస్ భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, వార్డెన్లు పాల్గొన్నారు.

# వైద్యవిద్యలో ప్రతిభావంతులకు గోల్డ్ మెడల్స్

- ప్రతి ఐదేళ్లకోసారి వైద్యులు రెన్యూవల్ చేసుకోవాలి
- ఆన్‌లైన్ విధానంలో నమోదును సులభతరం చేస్తాం
- విదేశాల్లో చదివిన వారికి నిబంధనల మేరకు అవకాశం
- రెగ్యులేటరీ అథారిటీగా మెడికల్ కౌన్సిల్ ఉంటుంది
- వైద్యులకు, రోగులకు వారథిలా పనిచేస్తాను
- ఏపీ వైద్యమండలి ఛైర్మన్ దగ్గుమాటి శ్రీహరిరావు
- వైద్యవిశ్వవిద్యాలయంలో బాధ్యతల స్వీకరణ



విజయవాడ(చైతన్యరథం): ఏపీ వైద్యమండలి ఛైర్మన్‌గా దగ్గుమాటి శ్రీహరిరావు బుధవారం ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా వైద్యవృత్తిలో సేవలు అంది స్తున్న తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులకు, రోగులకు మధ్య వారధిలా పనిచేస్తానని, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళతానని తెలిపారు. రెగ్యులేటరీ అథారిటీగా మెడికల్ కౌన్సిల్ ఉంటుంద న్నారు. హ్యూమన్ రైట్స్, మహిళా కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలపై తక్షణమే స్పంది స్తామని హామీ ఇచ్చారు. వారు ఫిర్యాదు చేసిన వారిపై ముందుగా హెచ్చరికలు చేస్తా మని, అయినా తీరుమార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ పట్టాలతో వైద్యవృత్తిలో ఉన్న వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాల్లో వైద్య విద్యనభ్యసించిన వారు మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే జాతీయ మెడిక ల్ కౌన్సిల్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అయితే ఇతర రాష్ట్రాల్లో కొన్ని వెసులుబాట్లు కల్పించారని, మన రాష్ట్రంలో కూడా ఆ మేరకు నిర్ణయం తీసుకోవాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. అలాగే 70 సంవత్సరాలు దాటిన వైద్యులకు క్రెడిట్ అవర్స్ లో సడలింపులు ఉండేలా నిబంధనలు సడలించనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్లు ఇకపై ఆన్‌లైన్ విధానంలో స్లాట్ బుకింగ్ పద్ధతిలో కొనసాగించనున్నట్లు వెల్లడించారు. రిజిస్ట్రేషన్ అయిన తరువాత వారి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపుతామని వివరించారు. ఇకపై పాత విధానంలో వలే యూనివర్సిటీ స్థాయి, కాలేజీ స్థాయిలో ప్రతిభ చూపి ప్రథమస్థానంలో నిలిచిన వైద్య విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను ప్రదానం చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఏపీఎంసీ వైస్ చైర్మన్ గోగినేని సుజాత, మెంబర్లు కె.సుబ్బా నాయుడు, సూర్యదేవర కేశవరావుబాబు, స్వర్ణగీత, రిజిస్ట్రార్ ఐ.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# డీఎంఈ ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీకి చర్యలు

*- 128 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్*

అమరావతి(చైతన్యరథం): డీఎంఈ పరిధిలోని ఆసుపత్రుల్లో సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో 128 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు వాకిన్ రిక్రూట్‌మెంట్‌కు ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ సూర్యకళ నోటిఫికేషన్ విడుదల చేశా రు. ఈనెల 16న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓల్డ్ జీజీహె చ్ క్యాంపస్, హనుమాన్‌పేట, విజయవాడ డీఎంఈ కార్యాలయంలో వాకిన్ రిక్రూట్ మెంట్ జరగనుంది.

డైరెక్ట్ రిక్రూట్మెంట్, లేటరల్ ఎంట్రీ ద్వారా పోస్టులు భర్తీ చేస్తారు. సీటీ సర్జరీలో 13, కార్డియాలజీలో 15, ఎండోక్రినాలజీలో 4, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరా లజీలో 6, మెడికల్ టాంకాలజీలో 15, నియోనేటాలజీలో 1, నెఫ్రాలజీలో 17, న్యూరో సర్జరీలో 19, న్యూరాలజీలో 11, పెడియాట్రిక్ సర్జరీలో 3, ప్లాస్టిక్ సర్జరీలో 3, సర్జికల్ అంకాలజీలో 12, యూరాలజీలో 8, వాస్క్యులర్ సర్జరీలో 1 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టు లకు వాకిన్ రిక్రూట్‌మెంట్ జరగనుంది. అర్హత, మార్గదర్శకాలకు https:// dme. ap.nic.in, https://apmsrb. ap.gov.in/msrb వెబ్‌సైట్లను చూడొచ్చు.



# సోమశిల జలాశయం నుంచి నీటి విడుదల

**- పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**- రబీలో రెండో పంట సాగుకు మేలు**
**- నెల్లూరు జిల్లా రైతాంగానికి శుభవార్త**

సోమశిల (చైతన్యరథం): అన్నదాతల ఆనందోత్సాహాల మధ్య నెల్లూరు జిల్లాలో సోమశిల జలాశయం నుంచి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం నీరు విడుద ల చేశారు. జలాశయంలో ప్రత్యేక పూజల అనంతరం గంగమ్మ తల్లికి చీర సారే, జలహారతి సమర్పించి నీటిని విడుదల చేశారు. నీటి విడుదలతో నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి నీరందనుంది. దీంతో రైతులు ప్రభుత్వానికి, మంత్రి ఆనంకు కృతజ్ఞతలు తెలిపారు. సోమశిలకు వచ్చిన మంత్రికి స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.



## సైన్యానికి దన్నుగా....

# వచ్చే ఐదేళ్లలో 52 నిఘా ఉపగ్రహాలు

**ఇన్-స్పేస్ చీఫ్ పవనకుమార్ వెల్లడి**



ఉపగ్రహ ఆధారిత నిఘా సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా భారత్ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే 'ఇస్రో' రానున్న ఐదేళ్లలో 52 నిఘా ఉపగ్రహాలను భూకక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉందని 'ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్, ఆథరైజేషన్ సెంటర్' చైర్మన్ పవనకుమార్ గోయెంకా వెల్లడించారు. ఢిల్లీలో నిర్వహించిన 'గ్లోబల్ స్పేస్ ఎక్స్ ప్లోరేషన్ కాన్ఫరెన్స్-2025' సందర్భంగా ఆయన ఓ వార్తా సంస్థతో మాట్లాడారు.

"అంతరిక్ష ఆధారిత నిఘా వ్యవస్థ విషయంలో భారత్ ఇప్పటికే బలమైన సామర్థ్యాలు కలిగి ఉంది. దానిని నిరంతరం మెరుగుపర్చుకోవాలి. ఈ క్రమంలోనే రక్షణ రంగం నిఘా సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు వచ్చే ఐదేళ్లలో 52 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రైవేటు రంగాన్నీ ఇందులో భాగస్వామ్యం చేస్తాం. 52 ఉపగ్రహాల్లో సగం ప్రైవేటు రంగం సమకూర్చుతుంది. మిగితావి ఇస్రో నిర్మిస్తుంది. ఈ ఉపగ్రహాలు శత్రువుల కదలికలను ట్రాక్ చేసేందుకు, సరిహద్దులను పర్యవేక్షించేందుకు, సైనిక కార్యకలాపాల సమయంలో సమన్వయాన్ని మెరుగుపర్చేందుకు త్రివిధ దళాలకు సాయపడతాయి.

నిఘా సామర్థ్యాల పెంపు నిర్ణయాలు కేంద్ర హోంశాఖ, రక్షణశాఖ చేతుల్లోనే ఉంటాయి" అని పవన కుమార్ గోయెంకా తెలిపారు. ఇస్రో తన 'స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సాంకేతికతను ప్రైవేటు రంగానికి బదిలీ చేసే ప్రక్రియలో ఉందని ఇన్-స్పేస్ చీఫ్ చెప్పారు. తక్కువ సమయంలో భూ దిగువ కక్ష్యలోకి చిన్న ఉపగ్రహాలను ప్రవేశపెట్టేందుకు ఎస్ఎస్ఎల్వీ'ని అభివృద్ధి చేశారు. ఇవి 10 కిలోల నుంచి 500 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500కి.మీ కక్ష్యలోకి ప్రవేశపెట్టగలవు. అత్యవసర సమయాల్లో రక్షణ బలగాలకు ఈ సామర్థ్యం అవసరం. 'ఎస్ఎస్ఎల్వీ' సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి సమయం ఆసన్నమైందని, మరికొద్ది రోజుల్లోనే దీనిపై ప్రకటన వెలువడే అవకాశం ఉందన్నారు..

## క్రీడాకారులకు మంత్రి మండిపల్లి అభినందన



అమరావతి (చైతన్యరథం): ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభినందించారు. సెపక్ తక్రాలో మహిళా జట్టు కాంస్య పతకం గెలిచిన రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టింది. ఈత (స్విమ్మింగ్) విభాగంలో జి.సంపత్ కుమార్ యాదవ్ 1500 మీటర్ల ఈతలో స్వర్ణ పతకం, 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో బ్రాంజ్ మెడల్ ఎం. ధిరుడు సామ్‌దేవ్, 1500 మీటర్ల ఫ్రీస్టైల్‌లో బ్రాంజ్ మెడల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల నిబద్ధత, శ్రమ, స్ఫూర్తిదా యకమైన పోరాటం అందరికీ ఆదర్శం. వీరి విజయం యువతకు ప్రేరణగా నిలుస్తుం దన్నారు. పతకాలు గెలిచిన క్రీడాకారుల కృషి, అంకితభావం రాష్ట్రానికి గర్వకారణం. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మెరిసి దేశానికి పేరు తెచ్చే విజయాలు సాధించా లని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర క్రీడా అభివృద్ధికి మరొక మెట్టు అని, ఇంకా మరిన్నీ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆర్టీజీఎస్‌పై స్విట్జర్లాండ్ రాయబారి ప్రశంసలు

- **ఇటువంటి వ్యవస్థలు ప్రజలకు అవసరం**
- **ఏపీ ప్రభుత్వానిది అద్భుతమైన ఆలోచన**
- **మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శప్రాయమని వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ అద్భుతమని, ప్రభుత్వాలకు ఇలాంటి వ్యవస్థల అవసరం ఎంతో ఉందని స్విట్జ ర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ ప్రశంసించారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్‌ను స్విట్జర్లాండ్ రాయబారి, ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆర్టీజీస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రఖర్ జైన్ వారికి స్వాగతం పలికి ఆర్టీజీ ఎస్ పనితీరును వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకుం దన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఈ సంస్థ ఒక వారధిలా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఫలాలు ప్రజలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేరేలా ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేలా, ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు కావాల్సిన సాంకేతిక తోడ్పాటును ఈ సంస్థ అందజేస్తుం దన్నారు. ప్రస్తుతం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత



మెరుగ్గా అందించడానికి వీలు గా మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందిస్తుందని వివరించారు. ప్రభుత్వ సేవల కోసం ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుం డా కేవలం తమ సెల్‌ఫోన్‌లోని వాట్సాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు పొందే సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం 290 వరకు వివిధ రకాల సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తున్నామని, రాబోయే రోజుల్లో వెయ్యి రకాల సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తామని వివరించారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అర్జీలు పెట్టుకునే సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు సేవలు అందించడమే కాకుండా ఆ సేవలపైన ప్రజలు సంతృప్తి చెందారా లేదా అనేది కూడా అభిప్రాయ సేకర ణ చేసి పనితీరు మెరుగుపరుస్తున్నామన్నారు. వాతావరణ మార్పులను నిరంతరం పర్యవే క్షించేలా ఆర్టీజీఎస్‌లో ప్రత్యేకంగా అవేర్ హబ్ ఏర్పాటు చేసి వాతావరణం గురించి ప్రజ లకు ఎప్పటికప్పుడు సమాచారం అందించే ఏర్పాటు చేశామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్‌ను ఏపీ ప్రభుత్వం పెద్దఎత్తున వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలం దించే దిశగా పయనిస్తోందని చెప్పారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు డ్రోన్ సేవలు విని యోగించుకునేలా ప్రభుత్వం చేస్తోందన్నారు. భారదేశానికి ఏపీ డ్రోన్ రాజధానిగా ఎద గాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలు డ్రోన్ సేవలను విరివిగా వినియో గించుకునేలా ప్రజలకు ప్రోత్సహిస్తున్నామన్నారు. స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సా ఫీ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పాలనలో ప్రజలకు మెరుగైన సేవలందించడానికి సాంకేతికతను వినియోగిస్తున్న తీరు ఆదర్శప్రాయమ న్నారు. ప్రభుత్వాలకు ఆర్టీజీఎస్ లాంటి ఒక కేంద్రీకృత పర్యవేక్షణ వ్యవస్థ ఎంతో అవసరమని, దేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలుస్తున్నందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు.

# మరి.. జగజ్జంత్రీ మాటేంటి?

**ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై ఫలించిన తెదేపా పోరాటం**

ఏపీ, కర్ణాటక సరిహద్దులోని ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో రూ.884 కోట్ల అక్రమాలు జరిగినట్టు తేల్చిన సీబీఐ కోర్టు గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా మైనింగ్ అనుమతుల్లో అక్రమాలకు గాలి జనార్దన్‌రెడ్డికి దన్నుగా నిలిచారు. గాలి జనార్దన్‌రెడ్డి అక్రమ మైనింగ్‌పై అప్పటి ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీలో, బయట చేసిన వీరోచిత పోరాటం ఇన్నాళ్లకు ఫలించి అక్రమార్కులకు శిక్షపడింది. ఆ రోజు వామపక్షాలతో సహా అందరూ అక్రమాలు జరగలేదని వాదించారు. అక్రమ మైనింగ్ అడ్డుగా ఉందని సుంకులమ్మ ఆలయాన్ని సైతం కూల్చివేశారు. దాదాపు 15ఏళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన అక్రమ మైనింగ్ కేసులో చివరికి నిందితులకు శిక్ష పడింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో రూ.884 కోట్ల అక్రమాలు జరిగి నట్లు సీబీఐ తేల్చిన కేసులో గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. మరి జాతి గనులను గంపగుత్తగా దిగమింగి వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యం స్థాపించి ప్రపంచానికే ఆదర్శ పురుషుడుగా, ప్రజా సేవకుడిగా, జనోద్ధారకుడిగా ప్రచారం చేసుకొంటూ ఇన్ని కేసులు, ఇన్ని సెక్షన్లు మోస్తున్న జగత్ కంత్రి సంగతేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు! తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని పారదర్శకతకు పాతరేసి సొంత ప్రయోజనాలే ధ్యేయంగా వివిధ రూపాల్లో ప్రజాధనం కొల్లగొట్టిన ఉదంతాలు చూసి ప్రపంచమే నివ్వెరపోవాల్సి వచ్చింది. పలు కంపెనీలతో క్విడ్ ప్రో కో ఒప్పందాలను జగన్ చేసుకొని భూములు, మైనింగ్ లీజులు, అడ్డగోలు అనుమతుల ద్వారా వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో లబ్ధిపొందిన పలు సంస్థలు పొందిన ప్రతిఫలానికి జగన్ కంపెనీలలో వేల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టినట్టు సీబీఐ నిగ్గుతేల్చింది. ఈ వ్యవహారంలో జగన్‌పై సీబీఐ దాఖలు చేసిన 11 చార్జిషీట్లలో 43వేల కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిగినట్టు నిగ్గుతేల్చింది ఎప్పుడో. ఆ ఆధారాలతో ఈడీ మరో 6 మనీ లాండరింగ్ కేసులు నమోదు చేసింది. నిజంగా జగన్ తరహాలో ఏకంగా 11 అక్రమాస్తుల కేసులతో మొత్తం 38 కేసుల్లో నిందితుడిగా ఉన్న రాజకీయ నాయకుడు దేశంలోనే లేరని చెప్పాలి. కుట్ర, మోసం, నేరపూరిత నమ్మక ద్రోహం, లెక్కలు తారుమారు చేయడం, క్రిమినల్ మిస్‌కండక్ట్‌తో పాటు అవినీతి నిరోధక చట్టాల కింద జగన్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. జగన్‌తోపాటు మాజీ ఎంపీ వి విజయసాయిరెడ్డిని ఈ కేసులో ప్రధాన నిందితునిగా సీబీఐ పేర్కొంది. అవినీతి భారతంలో కళ్లు బైర్లుకమ్మే విస్మయకర అవినీతిగాథ జగన్‌ది. 16 నెలలు జైలు జీవితం గడపడం, 11ఏళ్లుగా బెయిల్‌పై వుంటూ రాచకార్యాలు చెయ్యడం, 38 నేరాభియో గాల మూటను వీపున కట్టుకొని ఐదేళ్లు రాజ్యమేలడం జగన్ నేర చరిత కిరీటంలో కలికితురాయి.

అవినీతి రాజకీయ అక్రమార్కులకు, హంతకులకు సంకెళ్లు వెయ్యడంలో సీబీఐ-ఈడీ అసమర్ధత, అలసత్వం, రాజకీయ జోక్యంతో బెయిల్‌పై బయటికి వచ్చి తాను దిగమింగిన జనం సొమ్ముతో రాజకీయ పార్టీపెట్టి ధర్మ ప్రభువుగా ప్రచారం చేసుకొని అధికార పీఠం ఎక్కారు జగన్‌రెడ్డి. సీఎంగా ఎల్లవేళలా కంటికి రెప్పలా రాష్ట్ర, ప్రజా ప్రయోజనా లు కాపాడాల్సిన రాజశేఖరరెడ్డి ఎల్లలెరుగని కుంభకో ణాలతో జన ఖజానాకు చెందాల్సిన సమస్తాన్ని తన తనయుడు జగన్‌కి దోచిపెట్టిన తీరు నభూతో నభవిష్యత్ అన్న చందంగా సాగింది. సీబీఐ దాఖలు చేసిన నీకిది-నాకది చార్జిషీట్లలో ఘోషించింది అదే. తండ్రి, తనయుల ముడుపుల తతంగాన్ని కళ్ళకు కట్టే చిత్ర విచిత్రమైన అంశాలను ఎన్నింటినో వెలికి తీసి 11 చార్జిషీట్లు వేసింది సీబీఐ. ఈడీ 6 చార్జిషీట్లు వేసింది. ప్రపంచ చరిత్రలో ఏ రాజకీయ నాయకు డిపై ఇన్ని ఛార్జిషీట్లు, ఇన్ని అవినీతి ఆరోపణలు వచ్చిన దాఖలాలు లేవు. ప్రతి ఛార్జిషీట్‌లోను 420 అంటే మోసం చేశాడనే కేసు నమోదైంది. జగన్‌రెడ్డికి సంబంధించిన కేసులు విచారణ ఏళ్లతరబడి జీడిపాకాలుగా సాగుతూ విచారణ ఆతీగతీ ఉండటం లేదు. ఆమధ్య ఎంపీగాగా వున్నప్పుడు రఘురామ కృష్ణంరాజు దానిపై సుప్రీం కోర్టుకు వెళ్లగా జగన్‌పై సీబీఐ నమోదు చేసిన కేసులు అప్పటివరకు 3,041 సార్లు వాయిదా పడినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఏది ఏమైనా నేరారోపణలు రుజువైతే జగన్‌కి ఏడేళ్లు నుంచి యావజ్జీవ జైలు శిక్ష పడే అవకాశం వుంది. అంతటి ఘనాపాటి ఘన నింది తుడు నేడు అందరినీ అవినీతి పరులుగా చిత్రీకరి చేందుకు నిత్యం అవినీతి ఆరోపణలు చేయిస్తూ.. సొంత మీడియాలో అవినీతి చేస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై కట్టు కథనాలు రాయిస్తున్నారు.

**- నీరుకొండ ప్రసాద్**

# చివరి ఉగ్రవాది ఏరివేత వరకు ఆపరేషన్ సిందూర్

**ఉగ్రవాదంపై పోరాటంలో మోదీకి యావత్ జాతి మద్దతు**
**క్లిష్ట పరిస్థితుల్లో సెలబ్రిటీలు,పౌరులు బాధ్యతగా మెలగాలి**
**సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం పోస్టులు పెట్టవద్దు**
**దేశ సమగ్రతకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు**
**కాంగ్రెస్‌లో కొందరు నేతలు వైఖరి మార్చుకుంటే మంచిది**
**హైదరాబాద్‌లో మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్**




హైదరాబాద్ (చైతన్యరథం): చివరి ఉగ్రవాదిని అంతం చేసే వరకు ఆపరేషన్ సిం దూర్ ఆగకూడదు అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆకాంక్షించారు. ఉగ్రవాదం పై పోరాటంలో ప్రధాని మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. భారత సైన్యం చర్యలకు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహిం చారు. ఆపరేషన్ సిందూర్‌కు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారు. పహల్గాం మార ణహోమంతో 26 మంది పర్యటకులను దారుణంగా చంపేశారు. ఈ ఘటనతో దేశం మొత్తం శోకంలో మునిగిపోయింది. హిందువా? ముస్లిమా? అని అడిగి మరీ పర్యాటకులను చంపిన విధానం దారుణం. ఇలాంటి ఘాతుకానికి బదులివ్వాలని ప్రతిఒక్క భారతీయుడు కోరుకున్నాడు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి ఉగ్రవా దులకు భారత్ ఇచ్చిన జవాబు హర్షణీయమన్నారు. మిలటరీ దళాలు యుద్ధం చేస్తున్నప్పుడు సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు. త్రివిధ దళాల పోరాటాన్ని కించపరచేలా, దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా ఎవరు కామెంట్స్ చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సూచిం చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఒక ప్రశ్నకు సమాధానంగా పవన్‌కళ్యాణ్ మాట్లా డుతూ "దేశాన్ని సెలబ్రిటీలు నడిపించడం లేదు. వారే దేశం మొత్తం గొంతుక కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వారు కూడా ఈ తరుణంగా బాధ్యతగా దేశ సమగ్రత కాపాడేలా మాట్లాడాలి. పాకిస్థాన్ మీద ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లిపోవాలి అనే మాట విషయంలో..పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడే కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు అని మాత్రమే చెప్పాను. నేను చేసిన వ్యాఖ్యలకు జవాబుదారీతనంగా ఉంటాను. వారు తమ వైఖరి మార్చుకుంటే మంచిదే కదా.. ఇది దేశం మొత్తం చేస్తున్న యుద్ధం. ఇలాంటి సమయంలో పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడడం తప్పు అని మాత్రమే చెప్పాను. క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. ఏపీకి కూడా 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ప్రమాదం ఎటువైపు నుంచి అయినా మన మీదకు వచ్చే అవకాశం ఉంది. గతంలో ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ తీరం వరకు వచ్చాయంటే దాని అర్థం మనకు ప్రమాదం అన్ని వైపుల నుంచి పొంచి ఉంది. కాబట్టి ప్రజలంతా నిరంతరం అప్రమత్తంగా ఉండటం ప్రధానం. అందులోనూ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మరింత జాగ్రత్త అవసరమని స్పష్టం చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ప్రతిజ్ఞ

**పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

అనకాపల్లి, నర్సీపట్నం(చైతన్యరథం): నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి భారత సైన్యానికి మద్దతుగా ప్రతిజ్ఞ చేశారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులకు తగిన శాస్తి తప్పదని స్పష్టం చేశారు. దేశ భద్రత కోసం ప్రజలు ఒక తాటిపైకి రావాలని పిలుపు నిచ్చారు. భారతదేశం శాంతియుత దేశం.. కానీ శత్రు మూకలకు తగిన బుద్ధి చెప్పగల దని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, యువత, మహిళలు, పౌరు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆపరేషన్ సిందూర్‌తో పహల్గామ్ మృతుల ఆత్మలకు శాంతి

**ఉగ్రవాదంపై పోరాటానికి టీడీపీ సంపూర్ణ మద్దతు - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య**
**పార్టీ కేంద్ర కార్యాలయంలో సైన్యానికి వందనం**



మంగళగిరి(చైతన్యరథం): పహల్గామ్‌లో నరమేధానికి ప్రతికారంగా భారత ప్రభు త్వం ఆపరేషన్ సింధూర్‌తో తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడాన్ని టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్న కేంద్రానికి, మోదీకి సంపూర్ణ మద్దతు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఉగ్రవా దులపై జరిగిన దాడిని యావత్ దేశం గర్విస్తుంది. ఉగ్రమూకలను అంతం చేసేందుకు ఏ చర్యలు తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఇస్తామని ఇప్పటికే తమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ సభలో ప్రజల సమక్షంలోనే బహిరంగంగా తెలియజేశారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టం గర్వించే విషయం. ఇటువంటి సందర్భంలో యావత్ భారతావని మోదీ తీసుకునే నిర్ణయానికి సం పూర్ణ మద్దతు తెలపాలి. భారత సైన్యానికి యావత్ దేశం అండగా ఉంటుందన్నారు. పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ ఉగ్రమూకలను అణచివేసేందుకు జరిగిన దాడితో పాకిస్తాన్‌లోని ఉగ్రమూకలు వణికిపోతున్నారు. వారు మనవైపు చూడా లంటే భయపడేలా మోడి చర్యలు తీసుకుంటున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వానికి అండగా ప్రతిఒక్కరూ నిలబడాలని కోరారు. సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తున్న ఉగ్రమూకలను పూర్తిగా తుదముట్టించాలని కోరారు. అనంతరం భారత సైన్యా నికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవిరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, బాష్యం విద్యాసంస్థల అధినేత బాష్యం రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకు లు రమణ, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, గంటా గౌతమ్, వల్లూరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో పహల్గామ్ మృతులకు నివాళి

**భారత్ ఉక్కు సంకల్పానికి నిదర్శనం: మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



పహల్గామ్ దాడికి భారత సైన్యం ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉంది. ఉగ్ర పోరులో భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం..భారత సైన్యానికి వందనం. ఈ దాడితో బాధిత పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరుతుంది. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలి.

**భారత సైన్యం బుద్ధి చెప్పింది: మంత్రి అనగాని సత్యప్రసాద్**




పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు భారత్ సైన్యం గట్టిగా బుద్ధి చెప్పింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది. ఉగ్రవాదులను ఎక్కడ ఉన్నా ఏరివేస్తామని ప్రధాని మోదీ చెప్పిన మాటలు నిజమయ్యాయి.

**పాక్ చర్యలను ప్రపంచం ఖండిస్తోంది: మంత్రి కొల్లు రవీంద్ర**



ఆపరేషన్ సిందూర్‌తో పహల్గామ్ మృతులకు ఘన నివాళి అర్పించిన కేంద్ర ప్రభు త్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి ధన్యవాదాలు. ఇలాంటి ఘటనలకు పాల్పడాలంటే భయపడేలా సరైన నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు ప్రకటిస్తున్నాం. పాక్ చర్యలను ప్రపంచం ఖండిస్తోంది.

**ముష్కరుల దాడికి ప్రతీకారం : దేవాదాయ మంత్రి ఆనం**



ఆపరేషన్ సిందూర్ భారతదేశాన్ని సగౌరవంగా తలెత్తుకునేలా చేసింది. ముష్కరుల దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. పాకిస్తాన్ ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. ఉగ్రవాదుల స్థావరాలకు రక్షణ కల్పించడం మానేయాలి. పాక్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారత సైన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

**పహల్గామ్ మృతులకు నివాళి: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



పహల్గామ్ దుర్ఘటనలో మృతిచెందిన బాధితులకు భారత సైన్యం అందించిన ఘన నివాళి ఇది. ప్రధాని నరేంద్ర మోదీ బలమైన నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్‌తో గొప్ప పోరాటంతో ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారత్ సైన్యానికి శుభాకాంక్షలు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి ధీటుగా భారత్ సైన్యం చూపిన పోరాట స్ఫూర్తి దేశానికే గర్వకారణం.

**పాక్ బుద్ధి తెచ్చుకోవాలి: మంత్రి కొలుసు పార్థసారథి**




ఆపరేషన్ సిందూర్ భారతదేశాన్ని సగౌరవంగా తలెత్తుకునేలా చేసింది. పాక్ ప్రేరేపి త ఉగ్రవాదులకు భారత సైన్యం గట్టిగా బుద్ధి చెప్పింది. పాకిస్తాన్ ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. ఉగ్రవాదులకు స్థావరాలను కల్పించడం మానేయాలి. భారత సైన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

**రియల్ హీరోలకు సెల్యూట్: మంత్రి వాసంశెట్టి సుభాష్**



ఉగ్రవాదానికి మట్టు పెట్టేందుకు భారత్ చర్య అభినందనీయం. ఉగ్రవాదం ముగిం పు దశకు వచ్చే వరకు ఆపరేషన్ కొనసాగించాలి. పాకిస్తాన్ ఇకనైనా పాఠాలు నేర్చు కోవాలి. భారత సైన్యం ఆపరేషన్‌తో భారతదేశ గౌరవాన్ని ప్రపంచ పటంపై మరోసారి నిలిపారు. రియల్ హీరోలకు సెల్యూట్. సిందూరాన్ని సంప్రదాయ తిలకంగా మాత్రమే కాదు.. భారత అచంచలమైన సంకల్పానికి చిహ్నంగా ఉంటుందని నిరూపించారు.

**ఉగ్రవాదం అంతమే లక్ష్యం కావాలి : మంత్రి కందుల దుర్గేష్**



ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్య. పర్యాటకుల మరణానికి కారణమైన వారిపై ప్రతీ కారం తీర్చుకోవడం నిజమైన నివాళి. ఉగ్రవాదం అంతం కావడమే అంతిమ లక్ష్యం కావాలి. తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం. భారత సైన్యానికి వందనం. ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుంది.

## ఎడ్ల పందెలను తిలకించిన మంత్రి అచ్చెన్నాయుడు

**● విజేతలకు బహుమతులు అందజేత**



పొన్నూరు (చైతన్యరథం): గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం, వడ్లమూడి క్వారీ దేవాలయ ప్రాంగణంలో పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బలప్రదర్శన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. 8రోజులు జరిగే ఈ కార్యక్రమంలో.. 7వ రోజు అయిన గురువారం కార్యక్రమంలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఎడ్లను అన్నింటినీ ఒక చోటకు చేర్చి ఇంత భారీ ఎత్తున్న ఇంత గొప్ప కార్యక్రమం చేయడం చాలా పెద్ద విషయం. మన హిందూ ధర్మంలోనే ఎడ్లను గౌరవించడం అనేది ఇమిడి ఉంది. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అచ్చెన్నాయుడు అన్నారు.

## 'ఆపరేషన్ అభ్యాస్' - సైరన్ శబ్దాలతో మార్మోగిన విశాఖ

**● భారత్ - పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తల వేళ రాష్ట్రంలో పలుచోట్ల మాక్ డ్రిల్... తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన**



భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తల వేళ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆపరేషన్ అభ్యాస్ పేరిట విశాఖలో మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ దళాలు ప్రజలను ఎలా కాపాడతాయి అనే దానిపై ఓల్డ్ పోస్టాఫీసు కూడలి వద్ద స్థానికులకు అవగాహన కల్పించారు.

విశాఖలో నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా సైరన్ మోగించి బహుళ అంతస్తు భవనంలో మంటలు చెలరేగేలా చేశారు. అందులో చిక్కుకున్నవారిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది లోపలికి ప్రవేశించి క్షతగాత్రులను భుజాన వేసుకుని నిచ్చెన సహకారంతో కిందకు దింపారు. అప్పటికే సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బంది బాధితుడిని స్ట్రెచర్‌పై వైద్య శిబిరానికి తరలించి చికిత్స అందించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఇంట్లో చెలరేగిన మంటలను వివిధ శాఖల సమన్వయంతో మంటలను ఆర్పేసిన ఫైర్ సిబ్బంది, గ్యాస్ లీకై సిలిండర్ నుంచి వస్తోన్న మంటలను అదుపులోకి తెచ్చారు. ఆ తర్వాత ఘటనా స్థలానికి చేరుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, పర్సనల్ ప్రొటెక్టివ్ పరికరాలు ధరించి ప్రమాదానికి గురైన భవనంలోకి ప్రవేశించారు. భారీగా ఏర్పడ్డ పొగతో ఉక్కిబిక్కిరై అపస్మారక స్థితిలో ఉన్న క్షతగాత్రులను రక్షించి, ఆసుపత్రికి ఎలా తరలిస్తారన్న ప్రక్రియను ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు. తద్వారా భవనాల నుంచి ప్రజలను బయటకు తీసుకువచ్చే ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ మాక్‌డ్రిల్‌కు ఎన్‌సీసీ విద్యార్థులు సహాయసహకారాలు అందించారు. యుద్ధసమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స, ఆస్పత్రులకు తరలించడంపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు.

అదే విధందా విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలోనూ డిఫెన్స్ మాక్‌డ్రిల్ జరిగింది. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌సీసీ ఏయూ విద్యార్థులు సంయుక్తంగా ఈ మాక్ డ్రిల్ చేశారు. ఏయూ వీసీ ఆచార్య జి.వి. రాజశేఖర్, రిజిస్ట్రార్ ధనుంజయరావు, గ్రూప్ కమాండర్ కల్నల్ తాపస్ మండల్ నేతృత్వంలో ఈ మాక్ డ్రిల్ జరిగింది. భారత్ పాక్ మధ్య యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విశాఖలో నేవీ స్థావరాలున్నాయని, యుద్ధ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అనుసరించే విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

రైల్వే స్టేషన్‌లో పోలీసుల మాక్ డ్రిల్:

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ రైల్వే స్టేషన్‌లో విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జనసంచారం ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# అల్లూరి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్...

## నలుగురు మావోయిస్టులు మృతి



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఇందులో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో మావోయిస్టు కీలక నేత ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దు ప్రాంతమైన అల్లూరి జిల్లా వై రామవరం, జీకేవీధి మండలాల్లో భద్రతా బలగాల ఆధ్వర్యంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ కూంబింగ్‌లో మావోయిస్టులు ఎదురుపడటంతో పోలీసులు.. మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం అందింది. ఈ కాల్పుల్లో మావోయిస్టు కీలక నేత జగన్ అలియాస్ పందన్న మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మావోయిస్టు నేత జగన్పై రూ.20 లక్షల రివార్డ్ ప్రకటించి ఉన్నారు. మరో ఇద్దరు మావోయిస్టులు సంకు నాచికా, రమేష్ మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. వీరి నుంచి మొత్తం రెండు ఏకే-47లు స్వాధీనం చేసుకున్నారు. కాగా నక్సలైట్ల ఏరివేత కోసం కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా భద్రతా బలగాలు రాష్ట్రాల సరిహద్దుల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగిస్తూ.. మావోయిస్టులను మట్టుబెడుతున్నారు.

# టెన్త్, ఇంటర్‌లో ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు ప్రదానం

**●విద్యార్థులకు అందజేసిన మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయులు**



అమరావతి (చైతన్యరథం): ఏపీలో ఇటీవల విడుదలైన పది, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నగదు బహుమతులు అందించి ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సాంఘిక సంక్షేమ గురుకులాలు, వసతిగృహాలు, గిరిజన సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల నుంచి ఆయా విభాగాల వారీగా రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.20 వేలు, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థి రూ.15వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10వేల చొప్పున ఇచ్చారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత శాఖల మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, గుమ్మిడి సంధ్యారాణి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

**కష్టపడితే ఎవరైనా ఉన్నత శిఖరాల్ని చేరొచ్చు: మంత్రి డోలా**

సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాలల్ని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ప్రతిభ ఎవరి సొంతమూ కాదన్న ఆయన.. కష్టపడితే ఎవరైనా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలిసి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రభుత్వం సిలబస్ తగ్గించి గుణాత్మక విద్యను అందించాలని సంకల్పించిందని డోలా అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల్ని మరమ్మతులు చేసేందుకు, ఆధునీకరించేందుకు సీఎం చంద్రబాబు రూ.143 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఎక్స్ లెన్సీ కేంద్రాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10కి పెంచుతామని తెలిపారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో శత శాతం వచ్చేందుకు అధికారులు కృషి చేయాలని.. అక్టోబరు నుంచి కాకుండా జులై, ఆగస్టు నుంచే ట్యూటర్లను పెడతామని చెప్పారు. విద్యార్థులకు త్వరలో కాస్మోటిక్స్ కిట్స్ ఇవ్వబోతున్నామని, వంట సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వబోతున్నామని చెప్పారు. నూతన విద్యా సంవత్సరం నుంచి హాస్టళ్లకు, పాఠశాలలకు ప్రభుత్వం నాణ్యమైన బియ్యం ఇవ్వబోతోందన్నారు. అనంతరం మహిళా, శిశుసంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ.. సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో గురుకులాలను ఎన్టీఆర్ ప్రవేశపెడితే.. వాటిని చంద్రబాబు పూర్తిగా ఆధునీకరించారన్నారు.



## మోదీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం (చైతన్యరథం): ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. మహాత్మగాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. భారత సైన్యానికి జాతీయ జెండాలతో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఏ సమయంలోనైనా యుద్ధం వచ్చే అవకాశం ఉందన్నారు. శాంతియుత దేశమైన భారతదేశంలో దుశ్చర్యలకు పాల్పడుతున్న వారికి సరైన గుణపాఠం చెప్పాలన్నారు. భారత సైన్యానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

**రాష్ట్ర హోంమంత్రి హర్షం వ్యక్తం**

భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై హోంమంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ భారత దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని ప్రపంచ పటముపై మరోసారి నిలిపిందని కొనియాడారు. పహల్గామ్ దాడికి భారతదేశం సాహసోపేతంగా తగిన ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఉగ్రవాదానికి శాశ్వతంగా ముగింపు వచ్చే వరకు భారతదేశం తన ఆపరేషన్‌లను కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# టూరిజం హబ్‌గా రాజమండ్రి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

●గోదావరి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుతో శ్రీకారం... రానున్న రోజుల్లో రూ.220 కోట్లతో పలు అభివృద్ధి పనులు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): టూరిజం హబ్ గా రాజమండ్రి నగరాన్ని తీర్చిదిద్దుతామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. దానిలో భాగంగానే గోదావరి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుతో శ్రీకారం చుట్టామని తెలిపారు. రూ.8 కోట్ల నిధులతో రివర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినేడ్ అభివృద్ధి పనులకు గోదావరి గట్టున ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... కల్చరల్ క్యాపిటల్‌గా ఉన్న రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి అనేది నగర ప్రజల 15 ఏళ్ల కల అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పురంధేశ్వరితో కలిసి ఈ ప్రాంతంలో పర్యటించిన సమయంలో రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చుకుంటూ నేడు రూ.8 కోట్ల రిఫర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినేడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే రూ.14 కోట్ల నిధులతో లోయర్ ప్రామినేడ్ పనులను కూడా త్వరలోనే ప్రారంభించుకుంటామని చెప్పారు. ప్రస్తుతం పీవీ నరసింహారావు పార్కు, గౌతమీ నందనం పార్కులలో సుమారు 13 ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయని.. వాటికి మరింత శోభ తీసుకువచ్చేలా పనులు చేపడతామన్నారు. అంతేగానీ విగ్రహాలు తొలగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. టెంపుల్ సర్క్యూట్ లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రాలను అనుసంధానించే కార్యక్రమాన్ని ఇటీవల మంత్రి కందుల దుర్గేష్ చొరవతో ప్రారంభించుకున్నామని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా ఈ ప్రాంతాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు కూడా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. అభివృద్ధి అనేది ఎప్పుడు ఒక ప్రాంతానికి పరిమితం కాకూడదని.. వికేంద్రీకరణ జరగాలని ఎమ్మెల్యే అన్నారు. గతంలో చిన్నపాటి వర్షానికి కూడా వీరభద్ర నగర్ సహా పలు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యేవని.. కానీ ఈ ప్రభుత్వంలో చేపట్టిన కల్వర్టు పనులతో ఎక్కడా నీరు నిలిచే పరిస్థితి లేదన్నారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా పక్కా ప్రణాళికతో పనులు చేపడుతున్నామన్నారు. అలాగే నగరంలో నేటి నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవలసిందిగా సూచించారు.

రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రాజమహేంద్రవరంలో నగర ప్రజలు పెనుమార్పులు చూడబోతున్నారని తెలిపారు. అందులో తొలి అడుగుగా రూ. 8 కోట్ల రిఫర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినేడ్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అలాగే దిగువన వేమగిరి నుంచి బొబ్బర్లంక వరకు కూడా గోదావరి గట్టును అభివృద్ధి పరచడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

# మొదటి ఏడాదిలో ఏం ఇచ్చారో బేరీజు వేసుకోండి



కైకలూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలో ఇచ్చిన సంక్షేమ ఫలాలతో వైసీపీ ఇచ్చిన సంక్షేమాన్ని బేరీజు వేసుకుంటే అన్ని విధాలు కూటమి ప్రభుత్వం ఎక్కువ మంచి చేసిందని గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. కైకలూరులోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన కేఎస్ఎస్(కుటుంబ సాధికార సారథులు) ప్రారంభోత్సవ సభలో జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడారు. మొదటి ఏడాది బకాయి పింఛన్లతో కలిసి రూ.54 వేలు, మూడు ఉచిత సిలిండర్లు ఇచ్చినట్లు తెలిపారు. తల్లికి వందనం వచ్చే నెలలో రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో సగటున ఇద్దరు చిన్నారులకు రూ.30 వేలు చొప్పున ఇస్తామన్నారు. వైకాపా మొదటి ఏడాదిలో పింఛన్లు రూ.250, చేయూత మాత్రమే ఇచ్చిందన్నారు. బటన్ నొక్కుడు వల్ల ఏమాత్రం లాభం చేస్తుందనేది ఆలోచించాలని, ప్రభుత్వం చేసే పనుల ద్వారా ఉద్యోగ కల్పన జరగాలని, దాని వల్ల ప్రజల భవిష్యత్తు మారుతుందని చెప్పారు. కాగితాలపై ఊరేగే కంపెనీలు కాకుండా రూ.7 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించే కంపెనీలకు శంకుస్థాపనలు చేసినట్లు వివరించారు. దీని ద్వారా 4.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని తెలిపారు. కుటుంబ సాధికార సారథులుగా ఉంటేనే పార్టీ పదవులకు అర్హులని వివరించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్రావు, నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మెంటే పార్థసారథి, పెన్మత్స త్రినాథ్రాజు, నారగాని నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, కార్పొరేషన్ డైరెక్టర్లు కొడాలి వినోద్, పైడిమర్రి మాల్యాద్రి, ఆండ్రాజు శ్రీను, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైన్ షాప్‌కి పర్మినెంట్ రూమ్ ఇవ్వొద్దని ఎంపి కేశినేని శివనాథ్‌కి విజ్ఞప్తి

●వినతి పత్రం అందజేసిన ప్రియదర్శిని కాలనీ వాసులు



విజయవాడ (చైతన్యరథం): 42వ డివిజన్‌లోని కొండవీడు అకాడమీ ప్రక్కన వున్న వైన్ షాపుతో స్థానిక ప్రజలు, విద్యార్థులు, మహిళలు పలు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ వైన్ షాప్‌కి పర్మినెంట్ రూమ్ ఇవ్వొద్దని స్థానిక మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ ప్రజలు బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌లో ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి, సురేష్, ప్రసాద్, మేరీ తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యం కొనుగోలు చేస్తాం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



నిడదవోలు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో నూటికి నూరు శాతం ధాన్యం కొనుగోలు చేస్తున్నామని త్వరితగతిన రైతుల ఖాతాల్లో నగదు కూడా జమ చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వర్షం వచ్చి ధాన్యంలో తేమశాతం పెరిగిందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్క రైతు నుంచి ధాన్యం సేక రించి తీరుతామన్నారు. తేమ శాతం పెరిగితే ధాన్యం కొనుగోలు చేయరన్న అపోహలు రైతన్నలు నమ్మవద్ద న్నారు.ఏ రకమైన ధాన్యాన్ని అయినా మిల్లర్లు సేకరించి తీరాలని ఆదేశించామన్నారు.తూర్పు గోదావరి జిల్లాలోని నిడదవోలు మండలంలోనే 43,229 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని ఇది రాష్ట్రంలోనే అత్యధికమన్నారు. రైతులంతా సంతృప్తి చెందేలా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడమే భారత్ లక్ష్యం

● ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఎంపీ పుట్టా మహేష్



ఏలూరు (చైతన్యరథం): ప్రపంచ శాంతికి విఘాతంగా మారిన ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడమే భారత్ లక్ష్యం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్, పిఓకే ప్రాంతంలోని ఉగ్రవాద శిబిరాలపై జరిపిన ప్రతీకార దాడిని ఎంపీ మహేష్ కుమార్ స్వాగతించారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత సైన్యం ప్రతీకార దాడి నిర్వహించిన కొన్ని గంటల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం సమావేశమై తదుపరి చర్యలపై చర్చించిందని ఎంపీ తెలిపారు. సైన్యం నిర్వహించిన ఆపరేషన్‌ను కేంద్ర మంత్రివర్గంతో పాటు యావత్ భారత జాతి ప్రశంసించిందని ఎంపీ పేర్కొన్నారు. కేబినెట్ భేటీకి ముందు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ సరిహద్దుల్లో పరిస్థితి గురించి ప్రధానికి వివరించారని ఎంపీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై సైన్యం మెరుపు దాడులు నిర్వహించడం ద్వారా ఉగ్రవాదులకు భారత్ గట్టి హెచ్చరిక జారీ చేసిందని ఎంపీ అభిప్రాయ వ్యక్తం చేశారు. అత్యంత కచ్చితత్వంతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపిందని, పాకిస్తాన్ తిరిగి దాడికి దిగితే తిప్పి కొట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఎంపీ తెలిపారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేసే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారని ఎంపీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, భారత సైన్యం అండగా ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు.

# భారత సైన్యం అసమాన పోరాట పటిమకు ప్రతీక ఆపరేషన్ సిందూర్: జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): భారత సైన్యం అసమాన పోరాట పటిమకు ప్రతీక ఆపరేషన్ సిందూర్ అని కొనియాడార్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ సైనిక చర్య ద్వారా త్రివిధ దళాలు ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలు, సమర్థత, నిబద్ధతను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్, దేశ భద్రతను కాపాడేందుకు, శాశ్వతంగా ఉగ్రవాద పీడను వదిలించేందుకు చేపట్టిన అత్యంత కీలకమైన చర్యగా అభివర్ణించారాయన. బుధవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. భారత సైనికుల అచంచలమైన దేశభక్తి, యుద్ధసన్నద్ధత గురించి మాటల్లో వర్ణించలేమన్నారు. ఇదే సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా, భారత సైన్యం శత్రువులకు గట్టి హెచ్చరిక జారీ చేసినట్లైందన్నారు. భారత దేశ సార్వభౌమత్వంపై ఎవరూ కన్నెత్తి చూడలేరని, ఎక్కడైనా దాక్కున్న ఉగ్రవాదులను వెలికితీసి నిర్మూలించే సామర్థ్యం మన సైన్యానికి ఉందని ఈ దాడితో రుజువు చేశారన్నారు. ఈ ఆపరేషన్ దేశ ప్రజలలో ధైర్యం నింపడమే కాక, అంతర్జాతీయ సమాజంలో భారతదేశ శక్తిని మరింత బలోపేతం చేసిందన్నారు. ఈ సందర్భంగానే త్రివిధ దళాధిపతులకు, రాజకీయ నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు చీఫ్‌విప్ జీవీ. ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి దిశానిర్దేశం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన దూరదృష్టి, స్థిరమైన నాయకత్వం, దేశ భద్రత పట్ల నిబద్ధత ఈ విజయానికి మూలాధారమన్నారు. ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో, భారత్ శక్తివంతమైన శక్తిగా ఎదుగుతోందని ఆపరేషన్ సిందూర్ మరోసారి నిరూపించిందన్నారు.

# సీఎం చంద్రబాబుని కలిసిన నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధి గురించి ముఖ్యమంత్రితో చర్చించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి గురించి ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గానికి మంజూరు అయిన క్రిటికల్ కేర్ హాస్పిటల్ త్వరగా పూర్తి చేయాలని, పేదల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని సూచించారు.

## వీధి కుక్కల విషయంలో అధికారుల నిర్లక్ష్యం తగదు

**●అధికారుల తీరుపై మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో వీధిదీపాలు, చెత్తనిర్వహణ, డ్రైనేజీ నిర్వహణలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు నగర పాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని, పలు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రధానంగా వీధి కుక్కలు, డ్రైనేజీ, చెత్త, వీధి దీపాలు, ప్లాస్టిక్ నియంత్రణ, పార్కుల అభివృద్ధి, ఎల్.ఈ.డి బోర్డుల ఏర్పాటు, అనధికార బిల్డింగ్ నిర్మాణాలపై చర్యలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు, వీధి వ్యాపారుల పట్ల మున్సిపల్ సిబ్బంది దురుసు ప్రవర్తన వంటి అంశాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సభలో ప్రస్తావించారు.

**వీధి కుక్కల నియంత్రణ**

వీధి కుక్కల కట్టడి గురించి తాను ప్రశ్నిస్తే అధికారులు ఇస్తున్న సమాధానాలు వాళ్ళ అవగాహన రాహిత్యానికి నిదర్శనమని, వీధుల్లో కుక్కలు దాడి చేస్తుంటే దానిని అరికట్టమని నేను చెబితే, సంతానాన్ని అరికడతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నెల రోజుల క్రితం ఒక చిన్నారిపై దాడి చేయగా చిన్నారి చనిపోవడం బాధాకరమన్నారు. కుక్కలకు ఆహారం దొరక్క మతిస్థిమితాన్ని కోల్పోయి ప్రజల మీద దాడులు చేస్తున్నాయని, కనుక వీటికి ఒక షెల్టర్ నిర్మించాలని పదేపదే తాను అసెంబ్లీలో ప్రస్తావించానని అలాగే కౌన్సిల్ దృష్టికి పలుమార్లు తెచ్చినా కూడా ఎటువంటి మార్పులు కనిపించకపోవడం దారుణమన్నారు.

**డ్రైనేజీ, చెత్త, వీధి దీపాలు**

పశ్చిమ నియోజకవర్గంలో డ్రైనేజీ, చెత్త తొలగింపు, వీధి దీపాల ఏర్పాటు విషయంలో అధికారులు చూపిస్తున్న అలసత్వ కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారానికి నగర కమిషనర్ ఉదయాన్నే పలువార్డుల్లో తిరిగినా కూడా ఎక్కడ పరిష్కారం దొరకని పరిస్థితి ఉండటం దుర్మార్గమన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ, ఖాళీ స్థలాలు, వెండింగ్ జోన్ వంటి వాటిపై చర్చ జరిగే కార్యక్రమం రూపొందించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

**ఎల్ఈడి బోర్డులు**

నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో ఇదే ప్రాంతంలో తాము మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తామంటే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అనుమతించని నగరపాలక సంస్థ వారు ఇప్పుడు పెద్దపెద్ద ఇనుప స్తంభాలు ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు కలగడం లేదా? అని ప్రశ్నించారు. పశ్చిమ నియోజకవర్గంలో అనేక అనధికారిక బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రతిరోజు పత్రికల ద్వారా ప్రజల ద్వారా అర్జీలు వస్తున్నాయని, ఒక ఫ్లోర్‌కు అనుమతి తీసుకొని ఐదు ఫ్లోర్ నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటి లోగా పూర్తి చేస్తారో చెప్పాలని మాధవి కోరారు.

## విభిన్న ప్రతిభావంతులందరికీ ఉపకరణాలు అందజేస్తాం : ఎంపి కేశినేని శివనాథ్



నందిగామ (చైతన్యరథం): గత ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పట్టించుకోలేదని, ఎన్టీఆర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా విభిన్న ప్రతిభావంతులకు కావాల్సిన ఉపకరణాల గుర్తింపు ఎంపిక కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం 2022 లోనే పూర్తి చేయటం జరిగిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గత మూడేళ్లుగా ఎంపిక చేసిన వారికి ఉపకరణాల పంపిణీ చేయకుండా నిర్లక్ష్య వైఖరితో గత ప్రభుత్వం వ్యవహరించింది. ఇది ప్రజా ప్రభుత్వం... ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా పనిచేస్తుంది. ప్రజలకు అండగా వుంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కేంద్ర ప్రభుత్వం, కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో సంస్థ సహకారంతో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గంలో 193 మంది విభిన్న ప్రతిభావంతులకి వారికి అవసరమైన బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, చంక కర్రలు, చెవిటి మిషన్లు, చేతి కర్రలు పంపిణీ కార్యక్రమం బుధవారం నందిగామ పట్టణంలోని కె.వి.ఆర్ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వాడ్రేవు కామరాజు పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతులకి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కలిసి ఉపకరణాలు అందజేశారు.

**వ్యక్తిగత విమర్శలు చేసే వారికి గట్టిగానే సమాధానం చెబుతా**

తాను ఎక్కడో దాక్కుని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే రకం కాదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఎంపి కేశినేని శివనాథ్ బదులిచ్చారు. బుధవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించి తనపై వచ్చిన ఆరోపణలకు సరైన సమాధానం చెప్పాలనుకున్నాను..కానీ దేశంలో నెలకొన్న యుద్ధ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాజకీయాలు మాట్లాడానికి సరైన సమయం కాదని విరమించుకున్నట్లు తెలిపారు.

# సమిష్టి కృషితో సాధించిన విజయం ఇది

**●ఈ ఆర్‌వోబిని అడ్డుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి**

**●తల తెగిపడ్డా తప్పు చేయను... శంకర్ విలాస్ ఆర్ఓబి శంకుస్థాపన కార్యక్రమంలో పెమ్మసాని**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరంలో ప్రతిష్ఠాత్మకమైన శంకర్ విలాస్ వంతెన నిర్మాణ పనులకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.98 కోట్లతో వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... "ఈ ఫ్లై ఓవర్ మంజూరు ఫలితం అంతా పెమ్మసాని వల్లే జరిగిందని అందరూ అంటున్నారని, ఏదైనా ఒకే వ్యక్తి వల్ల ఏ అభివృద్ధి జరగదని సమిష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టును తీసుకొచ్చినప్పుడు ఎన్నో అపోహలు ఉన్నాయని, కానీ వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిడ్జి పొడవు ఇంతకముందు 430 మీటర్లు ఉంటే ఇప్పుడు అందుకు రెండింతలు పెంచామని, హిందూ కాలేజ్ దగ్గర బ్రిడ్జ్ ల్యాండ్ అయితే ట్రాఫిక్ మొత్తం జామ్ అవుతుందని, లెఫ్ట్ సైడ్ వెళ్లే వాళ్లకి ఇబ్బందులు ఏర్పడతాయని, ఫోర్ లైన్ బ్రిడ్జితో పాటు జిజిహెచ్ దగ్గర 3 అండర్ పాసులు ఇచ్చామన్నారు. సర్వీస్ రోడ్ల నిర్మాణానికి, బ్రిడ్జి నిర్మాణానికి అసలు సంబంధమే లేదు. భవిష్యత్తులో అవసరమైతే సర్వీస్ రోడ్లను మళ్లీ నిర్మించుకోవచ్చు. నాలుగు లైన్లకు బదులు ఆరు లైన్లతో వంతెన నిర్మించాలని చాలామంది అంటున్నారు. సిటీ మధ్యలో ఆరు లైన్ల వంతెన కట్టాలంటే రెండు వైపులా భారీగా ఆస్తి నష్టం ఏర్పడవచ్చు. ఆస్తి నష్టంపై ఎవరైనా ప్రశ్నిస్తే అసలు ప్రాజెక్ట్ పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో ఉన్న నిర్మాణాలు తొలగిస్తే ఇన్నర్ రింగ్ రోడ్డు మూడోదశ రహదారి నిర్మాణం కూడా మొదలు పెట్టవచ్చు. ఇప్పటికే మంజూరు చేయించుకున్న నాలుగైదు బ్రిడ్జిల నిర్మాణాలు కూడా రాబోయే 2- 3 ఏళ్లలో కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. తల తెగినా తాను మాత్రం తప్పు చేయనని రోడ్డు విస్తరణలో నిర్మాణాలు కోల్పోతున్నవారికి నష్టపరిహారం అందకపోతే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని పెమ్మసాని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, నక్కా ఆనందబాబు, బూర్ల రామాంజనేయులు, మొహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్ళా మాధవి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపీటీఏస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, మాదిగ కార్పోరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రానం హరిబాబు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం అభినందనీయం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (చైతన్యరథం): అమరావతి రాజధాని నిర్మాణానికి రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమని నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యాఖ్యానించారు. అమరావతి మండలం లేమల్లె గ్రామంలో అమరావతి రాజధాని భూ సేకరణ కోసం జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. అధికారులతో కలిసి భూ సేకరణపై రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం మన అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్న ఎమ్మెల్యే... అమరావతి మండలంలో భూ సేకరణకు తమ భూములను ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేలా రాజధాని అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో దానియేలు, ఎంపీడీవో పార్వతి, మండల పార్టీ అధ్యక్షులు మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## కుట్టుమిషన్ల శిక్షణ ద్వారా మహిళా ఆర్థిక ప్రగతికి బాటలు

**●వినుకొండలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుట్టుమిషన్ల శిక్షణ ద్వారా మహిళా ఆర్థికప్రగతికి బాటలు పడతాయని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అదే లక్ష్యంలో రూ.255 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా లక్షలమందికి మేలు జరగబోతుందన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46వేలమందికి, ఆర్థికంగా వెనకబడిన ఇతర కులాల వారిలో 56వేల 700మందికి ప్రభుత్వం కుట్టుమిషన్ల శిక్షణ ప్రారంభిస్తోందని తెలిపారు. ఇందుకోసం రూ.255కోట్లు నిధులు కేటాయించిందన్నారు. వినుకొండలోని గుర్రం జాషువా కళా ప్రాంగణంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ లాంఛనంగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మహిళలు ఇంటివద్దనే ఉపాధి, ఆదాయం పొందేలా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడానికి సువర్ణావకాశమని అభిప్రాయ పడ్డారు. వినుకొండలో బీసీ కార్పొరేషన్ ద్వారా 285మందికి మొదటి విడతలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 45 నుంచి 90 రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పొందిన వారందరికీ ప్రభుత్వఖర్చుతోనే కుట్టుమిషన్లు కొనిస్తామని తెలిపారు. మహిళా సాధికారిత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఆలోచించి తీసుకుని వచ్చిన ఈ కార్యక్రమాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# నిధులు తేవడంలో అనితరసాధ్యుడు కోటంరెడ్డి

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కితాబు

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): 339 అభివృద్ధి పనులను 60 రోజుల్లో పూర్తి చేసిన ఘనత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రశంసించారు. నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే కావడం గొప్ప విషయం అన్నారు. గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని గాంధీనగర్ నుండి డైకాస్ రోడ్డు వరకు 2 కోట్ల 67 లక్షలతో రోడ్డు సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే కావడం గొప్ప విషయమన్నారు. అభివృద్ధి పనులకు నిధులు తేవడంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దిట్ట అన్నారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి నిరంతరం శ్రమించే నాయకుడని అన్నారు.





# అవినీతి జాతర.. పేదల పథకాలకు పాతర

## గత వైసీపీ హయాంలో విధ్వంస పాలన : చేజర్ల వేంకటేశ్వర రెడ్డి విమర్శ



కోవూరు, (చైతన్యరథం): 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ పథకలన్నీ పూర్తిగా నిలిపివేసిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ధ్వజమెతారు. కోవూరులోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ 2014-19 మధ్య అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం విదేశాలలో ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం కోసం అంబేద్కర్ విదేశీ విద్యా పథకంను ప్రవేశ పెట్టీ అమలు చేసిందన్నారు. ఈ పథకం వల్ల అనేక మంది పేద విద్యార్థులు ప్రభుత్వం ఆర్థిక సహాయం తో విదేశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు వెళ్లారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు తప్పనిసరి పరిస్థితులలో ఈ పథకానికి జగనన్న విదేశీ విద్యా పథకం పేరు మార్చి, ఆచరణ సాధ్యం కాని అనేక నిబంధనలు పెట్టీ ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2019కి ముందు ఈ పథకం క్రింద ఎంపికై విదేశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తదుపరి చెయ్యవలసిన ఆర్థిక సహాయం కూడా వైసీపీప్రభుత్వం చేయక పోవడంతో విద్యార్థులు తమ సొంత డబ్బులతో మిగిలిన చదువులు పూర్తి చేసుకున్నారన్నారు. నిరంతరం పేద ప్రజలు గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ, కాపు విద్యార్థుల కోసం విదేశీ విద్యా పథకాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారన్నారు. ఈ పథకానికి అంబేద్కర్ విదేశీ విద్యా నిధి అని పేరు పెట్టాలని, ఈ పథకం క్రింద విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదువుకొనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.25 లక్షలు, బీసీ మైనార్టీ విద్యార్థులకు రూ.20 లక్షలు, ఈబీసీ కాపు విద్యార్థులకు 15 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం చేయాలని, అదే విధంగా ఎక్కువ మంది విద్యార్థులకు ఉపయోగపడేలా నిబంధనలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారాలను ఆదేశించారన్నారు. ఇంతటి గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.

### బేబీ కిట్స్ పథకం

ప్రభుత్వ హాస్పిటళ్లలో కాన్పులు చేసుకొనే తల్లులకు బేబీ కిట్స్ ఇచ్చే పథకాన్ని నాటి తెలుగుదేశం ప్రభుత్వం 2016 జులై 1 వ తేదీన ఎన్టీఆర్ బేబీ కీట్స్ పేరుతో ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం క్రింద బేబీల సంరక్షణ కోసం ఉపయోగపడే 11 రకాల వస్తువులను నాటి ప్రభుత్వం ఉచితంగా అందించిందన్నారు. ఈ పథకాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం వైఎస్ఆర్ బేబీ కీట్స్ అని పేరు మార్చి కొద్ది రోజులు అమలు చేసి 2021 నుండి నిలిపి వేసిందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కాన్పు చేసుకొన్న పేదల పిల్లలు ఎంతో ఉపయోగపడే బేబీ కిట్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. దీని వల్ల ప్రతి ఏడాది దాదాపుగా 4 లక్షల మంది తల్లులకు మేలు జరుగుతుందన్నారు. రూపాయల విలువ గలిగిన 11 వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందచేస్తుందని వివరించారు.

# భారత్ దెబ్బ పాక్‌కు చూపించారు

## ఆపరేషన్ సింధూర్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం, దేశంలో ప్రతి ఒక్క పౌరుడి మద్దతు ప్రధాని మోదీకి ఉంది



అనంతపురము, (చైతన్యరథం): భారత్ దెబ్బ కొడితే ఎలా ఉంటుందో.. ఇప్పుడు పాకిస్తాన్ కు బాగా తెలిసి వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆపరేష్ సింధూర్‌పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఎంతో ఆనందంతో పాటు గర్వంగా కూడా ఉందన్నారు. పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్ దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపిందన్నారు. ఎక్కడా పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రమూకల స్థావరాలపైనే గురి పెట్టడం మన దేశ సైనికులకున్న విలువలను ప్రపంచానికి చాటి చెప్పినట్టైందన్నారు. అను నిత్యం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఎంతో మందిని భారత్ మీద ఉసిగొల్పి పాకిస్థాన్ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. అందుకే ప్రధాన మంత్రి మోదీ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉగ్రమూకలను ఏరివేసే వరకు భారత సైన్యం విశ్రమించకూడదని దేశం మొత్తం మీ వెంట ఉందన్నారు. ఇందుకోసం ప్రధాన మంత్రి మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఎన్డీయే కూటమి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దేశ ప్రజలందరి మద్దతు ఉంటుందన్నారు. ఆపరేషన్ సింధూర్ ని విజయవంతమైన నేపథ్యంలో అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సెల్యూట్ చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.




# కావలిలో వైసీపీకి భారీ షాక్

## భారీ సంఖ్యలో టీడీపీలో చేరిన 29వ వార్డు వాసులు

కావలి, (చైతన్యరథం): పట్టణంలోని 29వ వార్డు వైసీపీ ఇంచార్జి పెనుమల్లి అశోక్ బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శనం

వింజమూరు, (చైతన్యరథం): వింజమూరు పట్టణంలోని విరాట్‌నగర్‌లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారి ఆలయంలో బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో స్వామి వారి ఆశీస్సులు పురోహితులు అందించారు. ముందుగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. శాలువా పూలమాల ధరింపజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు భక్తులు తదితరులు ఉన్నారు.



# ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన

మార్కాపురం, (చైతన్యరథం): శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి బుధవారం తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు టోల్గేట్ వద్ద ఆధ్వర్యంలో నూతన MSME ఇండస్ట్రియల్ పార్క్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఇండస్ట్రియల్ పార్క్ నియోజకవర్గానికి ఒక వరమని మొదటిగా 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తారని దీనిని 100 ఎకరాలకు విస్తరించవచ్చు అని మొదటిగా 15 కోట్లతో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మార్కాపురంలోని ఎస్టేట్లో ఏ రకంగా పరిశ్రమలు ఏర్పాటు చేశారో అదేవిధంగా ఈ పార్క్ ని అభివృద్ధి చేస్తామని ఇండస్ట్రియల్ పార్కులో వివిధ రకాల పరిశ్రమలు త్వరలో ఏర్పాటు చేస్తున్నాన్నామని తద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు వందల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. అదే రకంగా రిలయన్స్ సంస్థ వారు 1500 కోట్ల రూపాయలతో త్వరలో నియోజకవర్గంలో ప్లాంట్ నెల కల్పబోతున్నారని తద్వారా రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల కౌలు లభించబోతోందని వందల సంఖ్యలో ఉద్యోగాలు రాబోతున్నాయని వేల సంఖ్యలో పరోక్ష ఉపాధి కల్పించబోతున్నామని అన్నారు. ఇక్కడి నుండి రామాయంపట్నం పోర్టు 100 కిలోమీటర్లు, ఎయిర్పోర్టు సుమారు 150 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నాయని ఈ ప్రాజెక్టు కూడా నేషనల్ హైవే పక్కనే ఉందని అందువల్ల ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఈ పారిశ్రామిక వాడలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ అధికారులు, తర్లుపాడు మండల ప్రజలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# నిధులు తేవడంలో అనితరసాధ్యుడు కోటంరెడ్డి

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కితాబు

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): 339 అభివృద్ధి పనులను 60 రోజుల్లో పూర్తి చేసిన ఘనత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రశంసించారు. నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే కావడం గొప్ప విషయం అన్నారు. గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని గాంధీనగర్ నుండి డైకాస్ రోడ్డు వరకు 2 కోట్ల 67 లక్షలతో రోడ్డు సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే కావడం గొప్ప విషయమన్నారు. అభివృద్ధి పనులకు నిధులు తేవడంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దిట్ట అన్నారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి నిరంతరం శ్రమించే నాయకుడని అన్నారు.








# కావలిలో వైసీపీకి భారీ షాక్

### భారీ సంఖ్యలో టీడీపీలో చేరిన 29వ వార్డు వాసులు

కావలి, (చైతన్యరథం): పట్టణంలోని 29వ వార్డు వైసీపీ ఇంచార్జి పెనుమల్లి అశోక్ బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

### బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శనం

వింజమూరు, (చైతన్యరథం): వింజమూరు పట్టణంలోని విరాట్‌నగర్‌లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారి ఆలయంలో బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో స్వామి వారి ఆశీస్సులు పురోహితులు అందించారు. ముందుగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. శాలువా పూలమాల ధరింపజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు భక్తులు తదితరులు ఉన్నారు.



# అవినీతి జాతర.. పేదల పథకాలకు పాతర

## గత వైసీపీ హయాంలో విధ్వంస పాలన : చేజర్ల వేంకటేశ్వర రెడ్డి విమర్శ



కోవూరు, (చైతన్యరథం): 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ పథకలన్నీ పూర్తిగా నిలిపివేసిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ధ్వజమెతారు. కోవూరులోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ 2014-19 మధ్య అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం విదేశాలలో ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం కోసం అంబేద్కర్ విదేశీ విద్యా పథకంను ప్రవేశ పెట్టీ అమలు చేసిందన్నారు. ఈ పథకం వల్ల అనేక మంది పేద విద్యార్థులు ప్రభుత్వం ఆర్థిక సహాయం తో విదేశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు వెళ్లారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు తప్పనిసరి పరిస్థితులలో ఈ పథకానికి జగనన్న విదేశీ విద్యా పథకం పేరు మార్చి, ఆచరణ సాధ్యం కాని అనేక నిబంధనలు పెట్టీ ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2019కి ముందు ఈ పథకం క్రింద ఎంపికై విదేశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తదుపరి చెయ్యవలసిన ఆర్థిక సహాయం కూడా వైసీపీప్రభుత్వం చేయక పోవడంతో విద్యార్థులు తమ సొంత డబ్బులతో మిగిలిన చదువులు పూర్తి చేసుకున్నారన్నారు. నిరంతరం పేద ప్రజలు గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ, కాపు విద్యార్థుల కోసం విదేశీ విద్యా పథకాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారన్నారు. ఈ పథకానికి అంబేద్కర్ విదేశీ విద్యా నిధి అని పేరు పెట్టాలని, ఈ పథకం క్రింద విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదువుకొనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.25 లక్షలు, బీసీ మైనార్టీ విద్యార్థులకు రూ.20 లక్షలు, ఈబీసీ కాపు విద్యార్థులకు 15 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం చేయాలని, అదే విధంగా ఎక్కువ మంది విద్యార్థులకు ఉపయోగపడేలా నిబంధనలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారాలను ఆదేశించారన్నారు. ఇంతటి గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.

### బేబీ కిట్స్ పథకం

ప్రభుత్వ హాస్పిటల్లలో కాన్పులు చేసుకొనే తల్లులకు బేబీ కిట్స్ ఇచ్చే పథకాన్ని నాటి తెలుగుదేశం ప్రభుత్వం 2016 జులై 1 వ తేదీన ఎన్టీఆర్ బేబీ కీట్స్ పేరుతో ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం క్రింద బేబీల సంరక్షణ కోసం ఉపయోగపడే 11 రకాల వస్తువులను నాటి ప్రభుత్వం ఉచితంగా అందించిందన్నారు. ఈ పథకాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం వైఎస్ఆర్ బేబీ కీట్స్ అని పేరు మార్చి కొద్ది రోజులు అమలు చేసి 2021 నుండి నిలిపి వేసిందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కాన్పు చేసుకొన్న పేదల పిల్లలు ఎంతో ఉపయోగపడే బేబీ కిట్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. దీని వల్ల ప్రతి ఏడాది దాదాపుగా 4 లక్షల మంది తల్లులకు మేలు జరుగుతుందన్నారు. రూపాయల విలువ గలిగిన 11 వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందచేస్తుందని వివరించారు.

# ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన

మార్కాపురం, (చైతన్యరథం): శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి బుధవారం తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు టోల్గేట్ వద్ద ఆధ్వర్యంలో నూతన MSME ఇండస్ట్రియల్ పార్క్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఇండస్ట్రియల్ పార్క్ నియోజకవర్గానికి ఒక వరమని మొదటిగా 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తారని దీనిని 100 ఎకరాలకు విస్తరించవచ్చు అని మొదటిగా 15 కోట్లతో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మార్కాపురంలోని ఎస్టేట్లో ఏ రకంగా పరిశ్రమలు ఏర్పాటు చేశారో అదేవిధంగా ఈ పార్క్ ని అభివృద్ధి చేస్తామని ఇండస్ట్రియల్ పార్కులో వివిధ రకాల పరిశ్రమలు త్వరలో ఏర్పాటు చేస్తున్నాన్నామని తద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు వందల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. అదే రకంగా రిలయన్స్ సంస్థ వారు 1500 కోట్ల రూపాయలతో త్వరలో నియోజకవర్గంలో ప్లాంట్ నెల కల్పబోతున్నారని తద్వారా రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల కౌలు లభించబోతోందని వందల సంఖ్యలో ఉద్యోగాలు రాబోతున్నాయని వేల సంఖ్యలో పరోక్ష ఉపాధి కల్పించబోతున్నామని అన్నారు. ఇక్కడి నుండి రామాయంపట్నం పోర్టు 100 కిలోమీటర్లు, ఎయిర్పోర్టు సుమారు 150 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నాయని ఈ ప్రాజెక్టు కూడా నేషనల్ హైవే పక్కనే ఉందని అందువల్ల ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఈ పారిశ్రామిక వాడలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ అధికారులు, తర్లుపాడు మండల ప్రజలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# భారత్ దెబ్బ పాక్‌కు చూపించారు

### ఆపరేషన్ సింధూర్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం, దేశంలో ప్రతి ఒక్క పౌరుడి మద్దతు ప్రధాని మోదీకి ఉంది



అనంతపురము, (చైతన్యరథం): భారత్ దెబ్బ కొడితే ఎలా ఉంటుందో.. ఇప్పుడు పాకిస్తాన్ కు బాగా తెలిసి వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆపరేష్ సింధూర్‌పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఎంతో ఆనందంతో పాటు గర్వంగా కూడా ఉందన్నారు. పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్ దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపిందన్నారు. ఎక్కడా పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రమూకల స్థావరాలపైనే గురి పెట్టడం మన దేశ సైనికులకున్న విలువలను ప్రపంచానికి చాటి చెప్పినట్టైందన్నారు. అను నిత్యం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఎంతో మందిని భారత్ మీద ఉసిగొల్పి పాకిస్థాన్ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. అందుకే ప్రధాన మంత్రి మోదీ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉగ్రమూకలను ఏరివేసే వరకు భారత సైన్యం విశ్రమించకూడదని దేశం మొత్తం మీ వెంట ఉందన్నారు. ఇందుకోసం ప్రధాన మంత్రి మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఎన్డీయే కూటమి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దేశ ప్రజలందరి మద్దతు ఉంటుందన్నారు. ఆపరేషన్ సింధూర్ ని విజయవంతమైన నేపథ్యంలో అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సెల్యూట్ చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

## జిబ్రాల్టర్ నుంచి సిందూర్ వరకు..

# పాక్‌ను తరిమి కొడుతున్న భారత్








జమ్మూకశ్మీర్‌పై దశాబ్దాలుగా వివాదాన్ని కొనసాగిస్తున్న పాకిస్థాన్.. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై ఉగ్రమూకలను ఉసిగొల్పుతున్న సంగతి తెలిసిందే. వీటికి దీటుగా స్పందిస్తున్న భారత్.. ప్రతీకార దాడులతో బుద్ధిచెబుతున్నప్పటికీ దాయాది దేశం తీరు మారడం లేదు. ఇటీవల పహల్గాంలోనూ పర్యటకులపై ఊచకోతకు పాల్పడింది. ప్రతీకారంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడిచేసి పదుల సంఖ్యలో ముష్కర మూకలను మట్టుపెట్టింది. ఈ నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై భారత్ చేపట్టిన కీలక ఆపరేషన్లను పరిశీలిస్తే..

### ఆపరేషన్ సిందూర్..

పహల్గాంలో ఏప్రిల్ 22న అక్కడి పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులు.. 26మందిని ఊచకోత కోశారు. కన్నవారి, కట్టుకున్నవారి కళ్లముందే ప్రాణాలు తీసిన తీరు యావత్ ప్రపంచాన్ని కన్నీరు పెట్టించింది. దీనికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్లోని మొత్తం తొమ్మిది ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ముష్కరులను భారత సైన్యం మట్టుపెట్టింది.

### బాలాకోట్.. 2019

పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై దాడికి తెగబడిన ఉగ్రవాదులు... 40మంది సైనికులను పొట్టన పెట్టుకున్నారు. జైషే మహమ్మద్ ఈ దాడులు చేసినట్టు ప్రకటించుకుంది. దీనికి ప్రతీకారంగా బాలాకోట్‌లో జైషే ఉగ్ర స్థావరంపై ఫిబ్రవరి 26న భారత వాయుసేన వైమానిక దాడులు చేసింది. 1971 యుద్ధం తర్వాత పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి దాడులు చేయడం అదే తొలిసారి.

### సర్జికల్ స్ట్రైక్స్.. 2016

2016 సెప్టెంబర్‌లో జమ్మూకశ్మీర్ ఉరీలోని భారత సైనిక స్థావరంపై మిలిటెంట్లు దాడులకు తెగబడి 19మందిని చంపేశారు. అనంతరం పది రోజుల తర్వాత వ్యూహాత్మకంగా స్పందించిన భారత సైన్యం.. పీవోకేలోవున్న ఉగ్ర స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. అనేకమంది ఉగ్రవాదులను అంతం చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నట్టు ఆ ఘటనతో భారత్ నిరూపించుకుంది.

### కార్గిల్‌లో 'ఆపరేషన్ విజయ్' 1999

జమ్మూకశ్మీర్ కార్గిల్ సెక్టార్‌లో పాక్ సైన్యం అక్రమంగా చొరబడింది. దీంతో భారత్ ఆపరేషన్ విజయ్‌ను చేపట్టింది. భారత్ వాయుసేన కూడా సైన్యానికి తోడ్పాటు అందించింది. భీకర యుద్ధంలో పైచేయి సాధించిన భారత్.. జులైనాటికి ఆ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. అందుకే జులై 26ను కార్గిల్ విజయ్ దివస్‌గా నిర్వహించుకుంటున్నాం.

### ఆపరేషన్ మేఘదూత్..

లద్దాఖ్‌లోని సియాచిన్ గ్లేసియర్‌లో కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు 'ఆపరేషన్ మేఘదూత్‌ను భారత్ చేపట్టింది. సాల్టోరో రిట్జ్‌పై పైచేయి సాధించిన భారత బలగాలు.. ఆ ప్రాంతంలో శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేశాయి. అత్యంత ఎత్తైన ప్రదేశంలోని ఆ యుద్ధభూమి భారత్‌కు ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారింది. ఇప్పటికీ అక్కడ మన బలగాల గస్తీ ఉంటుంది.

### ఆపరేషన్ ట్రైడెంట్.. 1971

తూర్పు పాకిస్థాన్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న వేళ.. భారత్‌పై పాకిస్థాన్ దాడులకు తెగబడింది. ఇది కాస్త ఇరుదేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. అదే సమయంలో 1971 డిసెంబర్ 4న.. కరాచీ నౌకాశ్రయం లక్ష్యంగా భారత్ నౌకాదళం 'ఆపరేషన్ ట్రైడెంట్' చేపట్టింది. రంగంలోకి దిగిన భారత్ క్షిపణి బోట్లు.. ఊహించని రీతిలో పాక్ నౌకాదళ ఆస్తులు, ఇంధన నిల్వలను ధ్వంసం చేశాయి. ఆ యుద్ధంలో భారత్ నౌకాదళం ఆధిపత్యం కనబరచింది. చివరకు బంగ్లాదేశ్ ఏర్పాటుతో ఆ యుద్ధం ముగిసింది.

### పాక్.. ఆపరేషన్ జిబ్రాల్టర్.. 1965

కశ్మీర్‌ను ఆక్రమించాలనుకునే ఉద్దేశంతో పాకిస్థాన్ సైన్యం 1965లో సైనిక చర్య చేపట్టింది. పాక్ సైనికులు, తిరుగుబాటు దారులు మారువేషంలో కశ్మీర్లోకి చొరబడేందుకు చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్ ఇది. దానికి ఆపరేషన్ జిబ్రాల్టర్ పేరు పెట్టారు. దీనిని భారత్ సైన్యం దీటుగా తిప్పికొట్టింది. ఇరువైపులా భారీగా ప్రాణనష్టం జరిగింది. భారత్-పాక్ మధ్య రెండో అతిపెద్ద యుద్ధానికి దారితీసింది. ఐరాస నిర్దేశించిన కాల్పుల విరమణ, 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేయడంతో ఆ ఘర్షణకు ముగింపు పడింది.

### భారత్-పాక్ తొలియుద్ధం..

భారత్-పాక్‌లకు స్వాతంత్ర్యం పొందిన కొన్ని నెలలకే ఇరుదేశాల మధ్య ఘర్షణ ఏర్పడింది. దీనినే మొదటి కశ్మీర్ యుద్ధంగా పేర్కొంటారు. పాకిస్థాన్ మద్దతున్న ట్రైబల్ మిలీషియా దళాలు కశ్మీర్‌ను ఆక్రమించాయి. అప్పుడు అక్కడి మహారాజు భారత్‌లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. దీంతో ఆ ప్రాంతాన్ని రక్షించేందుకు భారత్ బలగాలను అక్కడికి పంపించడంతో ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైంది. 1948 వరకు ఇది కొనసాగింది. ఐరాస జోక్యంతో ఇరుదేశాలు కాల్పులు విరమించాయి. జమ్మూకశ్మీర్‌లో మూడింట రెండొంతుల భూభాగం భారత్ స్వాధీనం చేసుకోగా.. మిగతా భాగం పాక్ నియంత్రణలో ఉండిపోయింది. దాన్నే పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌గా పేర్కొంటున్నాం.

# ప్రమాద ప్రాంతాలకు పోకండి

## పాక్‌లోని పౌరులకు అమెరికా అడ్వైజరీ



'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులు చేపట్టిన నేపథ్యంలో అక్కడ ఉన్న తమ పౌరులకు అమెరికా రాయబార కార్యాలయం పలు హెచ్చరికలు జారీ చేసింది. సాయుధ దళాల సంఘర్షణకు అవకాశం ఉన్నందున భారత్-పాక్ నియంత్రణ రేఖకు సమీపంలో ఉన్న ప్రాంతాలకు ప్రయాణాలు చేయొద్దని సూచించింది. ఇరుదేశాల గగనతలాల మూసివేత, పాక్‌లోని పరిస్థితిని ఎప్పటికప్పుడు తాము నిశితంగా గమనిస్తున్నామని వెల్లడించింది. పాక్‌లో దాడులు జరిగిన ప్రాంతాలకు సమీపంగా ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లి ఆశ్రయం పొందాలని.. అమెరికా అడ్వైజరీ సూచించింది. ఆయా ప్రాంతాలకు వెళ్లాలనుకునేవారు తమ ప్రయాణాలను రద్దు చేసుకోవాలని సూచించింది.

కాగా పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడుల విషయంపై అమెరికా ఇప్పటికే స్పందించింది. ఈ ఘర్షణకు వీలైనంత త్వరగా ముగింపు పలకాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. రెండు శక్తిమంతమైన దేశాల మధ్య యుద్ధం ఎవరూ కోరుకోరని, భారత్, పాక్‌లకు ఎంతో చరిత్ర ఉందని అన్నారు. వీటి మధ్య ఎన్నో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ.. ప్రపంచానికి శాంతి మాత్రమే కావాలని, ఘర్షణలు వద్దని అన్నారు. యూఎస్‌లోని భారత రాయబార కార్యాలయం మాట్లాడుతూ.. "ఆధారాలు, సాంకేతిక సమాచారం, అక్కడినుంచి ప్రాణాలతో బయటపడిన వారి సాక్ష్యం ఆధారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడులకు పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. ఈ దాడిలో అక్కడి పౌర, ఆర్థిక, సైనిక లక్ష్యాల జోలికి భారత్ వెళ్లలేదు. కేవలం ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు జరిగాయి" అని పేర్కొంది. మరోవైపు ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత రాయబారికి పాక్ సమన్లు జారీ చేసినట్టు అధికారులు పేర్కొన్నారు.

# శాంతిని సూచించిన ప్రపంచ దేశాలు

## వివిధ దేశాల నేతల స్పందనలిలా...





'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పహల్గాం ఘటనకు ప్రతీకార చర్య చేపట్టింది. ఇందులోభాగంగా మంగళవారం అర్ధరాత్రి 1-44 గంటలకు పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. దీనిపై ప్రపంచ నేతలు స్పందిస్తున్నారు. ఇరుదేశాలు ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. ఈ దాడులు త్వరగా ముగిసిపోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. మరోవైపు భారత సైనిక చర్యల గురించి భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబాల్ అమెరికా సలహాదారు మార్క్ రూబియోతో మాట్లాడారు. "దీనికి వీలైనంత త్వరగా ముగింపు పలకాలి. రెండు శక్తిమంతమైన దేశాల మధ్య యుద్ధం ఎవరూ కోరుకోరు. భారత్, పాక్‌కు ఎంతో చరిత్ర ఉంది. వీటి మధ్య ఎన్నో ఉద్రిక్తతలు ఉన్నాయి. అయితే ప్రపం చానికి శాంతి కావాలి. ఘర్షణలు వద్దు అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యా నించారు. భారత్, పాక్ రెండూ దాయాది దేశాలు. ఇవి రెండూ చైనాకు పొరుగు దేశాలే. చైనా అన్ని రకాలుగా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తుంది. శాంతి, స్థిరత్వంతో భవిష్యత్ ప్రయోజనాల కోసం వ్యవహరించాలని ఇరు దేశాలను కోరుతున్నాం. ప్రశాంతంగా ఉంటూ సంయమనం పాటించాలి. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలను దూరంగా ఉండాలని భారత్, పాకిస్థాన్లను కోరుతున్నాం" అంటూ చైనా స్పందించింది. "ఆత్మ రక్షణ కోసం భారత్ దాడి చేస్తోంది. అమాయకులపై దాడి చేసి దాక్కోవడం కుదరదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకోవాలి. భారత్‌కు మా మద్దతు ఉంటుంది" అని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ వ్యాఖ్యా నించారు. "భారత్-పాకిస్థాన్ల మధ్య పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాం. శాంతి యుత పరిష్కార దిశగా చర్చలు జరపాలి" అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. "రెండు దేశాల సైనికులు సంయమనం పాటించాలి" అని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. 'భారత్-పాక్ మధ్య ఘర్షణలను ప్రపంచం భరించలేదు. సంయమనం పాటించాలి. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలి, శాంతియుతంగా సమస్యను పరిష్కరించు కోవాలి" అని యూఏఈ ఉప ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ సూచించారు.

చైతన్యరథం



## టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ వీడ్కోలు

*'అందరికీ.. హలో! నా టెస్ట్ క్రికెట్ రిటైర్మెంట్ గురించి మీకు చెప్పాలనుకుంటున్నాను. సుదీర్ఘ ఫార్మాట్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో నాపై మీరు చూపించిన ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. ఇక నేను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతాను.'అని రోహిత్ శర్మ తన ఇన్‌స్టా స్టోరీలో పేర్కొన్నాడు.*

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం వెల్లడించాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని కథనాలు వచ్చిన కాసేపటికే హిట్ మ్యాన్ తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన హిట్ మ్యాన్.. వన్డే క్రికెట్‌లో కొనసాగుతానని తెలిపాడు.

12 సెంచరీలు..

రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌లో 67 మ్యాచ్‌ల్లో 116 ఇన్నింగ్స్‌లు ఆడి 40.57 సగటుతో 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలతో పాటు 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 212. పరిమిత ఓవర్ల తరహాలో రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ గొప్పగా సాగలేదు. 2013లో వెస్టిండీస్‌తో కోల్‌కతా వేదికగా జరిగిన మ్యాచ్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన రోహిత్ శర్మ.. తొలి ఇన్నింగ్స్‌లోనే 177 పరుగులు చేశాడు. తన రాకను ఘనంగా చాటుకున్నా.. ఆ జోరు కొనసాగించలేకపోయాడు.

ఓపెనర్‌గా ప్రమోషన్‌తో..

2019లో ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకోవడం అతని టెస్ట్ కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా చెప్పుకోవచ్చు. ఓపెనర్‌గా తన తొలి సిరీస్‌లోనే సౌతాఫ్రికాపై రోహిత్ శర్మ రెండు సెంచరీలు బాదాడు. ఈ సిరీస్‌లో రాంచీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 212 పరగులు చేశాడు. ఇది అతనికి ఏకైక టెస్ట్ డబుల్ సెంచరీ. ఇంగ్లండ్ గడ్డపై సెంచరీ బాదిన రోహిత్.. ఆస్ట్రేలియాలోనూ ఓ సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ అనంతరం 2022లో భారత టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన రోహిత్.. జట్టును డబ్ల్యూటీసీ 2023 ఫైనల్‌కు చేర్చాడు. కానీ టైటిల్ అందించలేకపోయాడు. రోహిత్ సారథ్యంలో భారత్ టెస్ట్ టీమ్ ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయింది.

బోర్డర్ గవాస్కర్ వైఫల్యంతో..

ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. చివరి టెస్ట్‌కు తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. ఆ సిరీస్‌లో భారత్ ఓడిపోవడంతో రోహిత్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. అప్పుడే రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తారని అంతా భావించారు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంతో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తాడని అనుకున్నారు. కానీ భారత టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని బుధవారం వార్తలు వచ్చాయి.

ఈ కథనాలు వచ్చిన కాసేపటికే రోహిత్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ గాయంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. గాయం కారణంగానే అతను ఐపీఎల్ 2025 సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడుతున్నాడు. ఈ క్రమంలోనే అతను సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికి.. వన్డే ఫార్మాట్‌లో కొనసాగాలని భావించినట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ తప్పుకోవడంతో టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికి దక్కుతాయనేది ఆసక్తికరంగా మారింది.

# ఎట్టకేలకు చెన్నై ఖాతాలో మూడో విజయం

### *2 వికెట్ల తేడాతో గెలుపు - కేకేఆర్ ఇంటికి..?*

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. వరుసగా నాలుగు పరాజయాల తర్వాత విజయం సాధించింది. బుధవారం కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో సీఎస్‌కే 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్‌లో మహేంద్ర సింగ్ ధోనీ( 17 నాటౌట్) సిక్స్ బాది చెన్నై విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ ఓటమితో కేకేఆర్ ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. ఆ జట్టు చివరి 2 మ్యాచ్‌లు గెలిచినా ప్లే ఆఫ్స్ చేరలేని పరిస్థితి నెలకొంది.



ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. అజింక్యా రహానే(33 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకోగా.. ఆండ్రీ రస్సెల్(21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 38), మనీష్ పాండే(28 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 36 నాటౌట్) పర్వాలేదనిపించారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్(4/31) నాలుగు వికెట్లు తీయగా.. అన్షుల్ కంబోజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు.

అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 19.4 ఓవర్లలో 8 వికెట్లకు 183 పరుగులు చేసి గెలుపొందింది. డెవాల్డ్ బ్రెవిస్(25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీతో రాణించగా.. అరంగేట్ర ప్లేయర్ ఉర్విల్ పటేల్(11 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 31), శివమ్ దూబే(40 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 45 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. కేకేఆర్ బౌలర్లలో వైభవ్ అరోరా(3/48) మూడు వికెట్లు తీయగా.. హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి రెండేసి వికెట్లు పడగొట్టారు. మోయిన్ అలీకి ఓ వికెట్ దక్కింది.

మలుపు తిప్పిన బేబీ ఏబీడీ..

ఈ మ్యాచ్ గెలుపు క్రెడిట్ బేబీ ఏబీ డివిలియర్స్‌దే. విధ్వంసకర బ్యాటింగ్‌తో అతను మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. 180 పరుగుల లక్ష్యఛేదనలో సీఎస్‌కేకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు ఆయుష్ మాత్రే(0), డెవాన్ కాన్వే(0) డకౌట్‌గా వెనుదిరిగారు. అరంగేట్ర ప్లేయర్ ఉర్విల్ పటేల్ మెరుపులు మెరిపించినా.. ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయాడు. అశ్విన్(8), జడేజా కూడా నిరాశపర్చడంతో సీఎస్‌కే 60 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

ఈ పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన డెవాల్డ్ బ్రెవిస్.. విధ్వంసం సృష్టించాడు. ముఖ్యంగా వైభవ్ అరుణ్ బౌలింగ్‌లో 3 సిక్స్‌లు, 3 ఫోర్లతో.. 6 బంతుల్లో 6 బౌండరీలు బాది 22 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ప్రమాదకరంగా మారిన అతన్ని వరుణ్ చక్రవర్తి ఔట్ చేశాడు.

సిక్సర్‌తో గెలిపించిన ధోనీ..

బ్రెవిస్ ఔటైనా.. గెలుపు ఆశలు రేకెత్తించడంతో శివమ్ దూబే- ధోనీ ఆచితూచి ఆడారు. 19వ ఓవర్‌లో భారీ షాట్ ఆడే క్రమంలో దూబే, నూర్ అహ్మద్ ఔటవ్వగా.. ఆఖరి ఓవర్‌లో చెన్నై విజయానికి 8 పరుగులు అవసరమయ్యాయి. రస్సెల్ వేసిన ఈ ఓవర్ తొలి బంతినే ధోనీ భారీ సిక్సర్ బాది విజయాన్ని ఖాయం చేశాడు. అన్షుల్ కంబోజ్ బౌండరీ బాది మ్యాచ్‌ను ముగించాడు.





# జెమీమా శతకం.. ముక్కోణపు వన్డే సిరీస్‌లో ఫైనల్‌కు భారత మహిళలు

### 23 పరుగుల తేడాతో సౌతాఫ్రికాపై విజయం!




శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత మహిళల జట్టు ఫైనల్‌కు చేరింది. సౌతాఫ్రికాతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 23 పరుగుల తేడాతో గెలుపొందింది. భారత బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్(101 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 123) శతకంతో విజయంలో కీలక పాత్ర పోషించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 337 పరుగులు చేసింది. దీప్తి శర్మ(84 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకుంది. జెమీమాతో కలిసి ఐదో వికెట్‌కు 122 పరుగులు జోడించింది. సఫారీ బౌలర్లలో మసబట, నదినే, మ్లబా రెండేసి వికెట్లు తీసారు.

అనంతరం సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 314 పరుగులే చేసి ఓటమిపాలైంది. అన్నరీ డెర్క్సెన్(80 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81), క్లోట్రియాన్(43 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అమన్‌జ్యోత్ కౌర్ మూడు వికెట్లు తీయగా.. దీప్తి శర్మ రెండు, శ్రీ చరణి, ప్రతీకా రావల్ తలో వికెట్ తీసారు.

ఈ సిరీస్‌లో భారత్‌కు ఇది మూడో విజయం కాగా.. సౌతాఫ్రికాకు వరుసగా మూడో పరాజయం. దాంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఈ టోర్నీ నుంచి సౌతాఫ్రికా నిష్క్రమించింది. శ్రీలంకతో సౌతాఫ్రికా మరో మ్యాచ్ ఆడాల్సి ఉంది. మరోవైపు 4 మ్యాచ్‌లో భారత్ మూడు గెలిచింది. శ్రీలంకతో ఒకే ఒక్క మ్యాచ్ ఓడింది. ఆదివారం జరిగే ఫైనల్లో శ్రీలంకతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.

# కడుపుబ్బ నవ్విస్తాం

"ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారు" అంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణుకు జోడీగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా 9న థియేటర్లకు రానుంది. ఈ సందర్భంగా కేతిక మీడియాతో మాట్లాడింది.

"గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పట్నుంచో కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు హ్యాపీ. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ. దీంట్లో ప్రేమకథ కూడా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్టయ్యేలా ఉంటుంది. ఇక –ఈ కామెడీ నాకు కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు.



అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరీ కష్టం. నాకైతే సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారు. రాబిన్‌హుడ్‌లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజు' ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తులో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని. ప్రస్తుతం హిందీలో సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తా' అని పేర్కొంది కేతిక శర్మ.

## బ్లో అప్



రెజీనా కాసాండ్రా

# అచంచల సంకల్పమే - సిందూర్!




పహల్గాం ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే దాడులు చేసినట్టు కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియా అంతా భారత సైన్యానికి జేజేలు పలుకుతోంది. 'భారత్ మాతా కీ జై', 'మేమంతా. మీ వెంటే' అంటూ నెటిజన్లు, ప్రముఖులు పోస్టు పెడుతున్నారు. తాజాగా మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్లాల్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. "మేం సిందూరాన్ని సంప్రదాయ తిలకంగా మాత్రమే కాదు.. మా అచంచలమైన సంకల్పానికి చిహ్నంగానూ ఉపయోగిస్తాం. మాకు ఎన్ని సవాళ్లు ఎదురైనా.. నిర్భయంగా, గతంకంటే బలంగా వస్తాం. భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, బీఎస్ఎఫ్‌లోని ప్రతి ధైర్యవంతుడికీ వందనాలు. మీ అందరి ధైర్యం మా గర్వాన్ని మరింత పెంచుతుంది. మిమ్మల్ని చూసి దేశమంతా గర్విస్తోంది. జైహింద్" అని మోహన్ లాల్ పోస్ట్ పెట్టారు.

## మేమంతా మీతోనే..!

పహల్గాంలో జరిగిన పైశాచిక చర్యకు భారత్ దీటైన స్పందన ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. దీనిపై ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత్ సైన్యాన్ని ఉద్దేశిస్తూ పోస్టు పెడుతున్నారు. 'జై హింద్', 'భారత్ మాతాకీ జై', 'ఆపరేషన్ సిందూర్' అంటూ హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైనందుకు ఆనందంగా ఉందంటూ అగ్ర కథానాయకుడు చిరంజీవి 'జైహింద్' అని రాశారు.



ఎన్నో రోజుల నిశ్శబ్దం తర్వాత 'ఆపరేషన్ సిందూర్' భారతదేశం మొత్తంలో స్ఫూర్తిని నింపింది. త్రివిధ దళాల ధైర్యం, అలాగే ఈ ఆపరేషన్‌కు నాయకత్వం వహించి సైన్యానికి అండగా ఉన్న ప్రధానమంత్రికి ధన్యవాదాలు. మేమంతా మీతోనే ఉన్నాం"

**– పవన్ కల్యాణ్**

జై హింద్ కీ సేనా.. భారత్ మాతాకీ జై..

**– రితేశ్ దేశముఖ్**



మా ప్రార్థనలన్నీ భద్రతా బలగాలతో ఉంటాయి. ఒకే దేశం.. కలిసి నిలబడదాం.

**– ఆనంద్ మహీంద్రా**



పోరాటం ఇప్పుడే ప్రారంభమైంది. లక్ష్యం పూర్తయ్యేవరకూ ఆగదు. దేశం మొత్తం మీతో ఉంది. జైహింద్.

**– రజనీకాంత్.**



"తగిన న్యాయం జరిగింది. మేరా భారత్ మహాన్. సైనికులకు సెల్యూట్'

**– మహేశ్ బాబు**

"జైహింద్.. ఆపరేషన్ సిందూర్"

**– నాని**



ఉగ్రవాదాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో మాత్రమే భారత్ చర్యలు చేపట్టింది. పాకిస్థాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు. మన దేశం లక్ష్యాలను నిర్దేశించుకోవడంలో సంయమనం పాటించింది. 26మందిని దారుణంగా చంపినందుకు మాత్రమే ఈ చర్యలు జరిపింది. మేం నిబద్ధతకు కట్టుబడి ఉంటాం.

**– ప్రకాశ్ రాజ్**



ప్రస్తుతం ప్రతి కదలిక పైనా దృష్టిపెట్టాలి. అన్నిటినీ నిశితంగా పరిశీలించాలి.

**– విశ్వక్సేన్**

భారత్ మాతా కీ జై.. న్యాయం జరిగింది

– ఖుష్బూ



ప్రజల భద్రత కోసం ప్రార్థిద్దాం. ఉగ్రవాదం, దాడులు అనే పదాలు లేకుండా ప్రజలు ప్రశాంతమైన జీవితాలను గడిపే రోజు కోసం ఎదురుచూస్తున్నా. ప్రశాంతంగా, సుసంపన్నంగా జీవిద్దాం. జై హింద్

**– విజయ్ దేవరకొండ**



"మన ఆర్మీ క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. జైహింద్'

**– ఎన్టీఆర్**

"రియల్ హీరోలకు సెల్యూట్. దేశం కోసం ఇండియన్ ఆర్మీ ఏం చేయగలదో 'ఆపరేషన్ సిందూర్' మరోసారి రుజువైంది. దేశం గర్వపడేలా చేశారు. జైహింద్'

**– మమ్ముట్టి**



"సాయుధ దళాలు ఒక్కటైన వేళ.. గర్వంగా ఉంది. భారత ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక సైనిక చర్యను అభినందిస్తున్నా"

**– కమల్ హాసన్**

భద్రతా దళాలకు మరింత బలాన్నివ్వాలని ప్రార్థిద్దాం. ఒకే దేశం.. కలిసి నిలబడదాం. వందేమాతరం

**– మధుర్ భండార్కర్**

"ఇదీ భారతసైన్యం.. జైహింద్'

**– శివ కార్తికేయన్**